**కల్వకుర్తి జులై 17 (నినాదం):** కల్వకుర్తి పట్టణంలోని గాంధీ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న వెంటనే విద్యార్థుల హాజరు, ఉపాధ్యా యుల హాజరు, తరగతుల నిర్వహణ, బోధన విధానం, విద్యార్థుల అభ్యాస స్థాయి, పాఠశాల నిర్వహణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారు చదువు తున్న పాఠాలు, పుస్తకాల వినియోగం, ఉపాధ్యాయుల బోధన, ప్రతిరోజూ తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా అనే విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులు పనిచేస్తుం డగా,ప్రధానోపాధ్యాయుడు శంకర్‌తో పాటు ఉపాధ్యాయులు లావణ్య, మానస విధులకు గైర్హాజరైనట్లు కలెక్టర్ గుర్తించారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా ముగ్గురు ఉపాధ్యా యులు ఒకేసారి విధులకు రాకపోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన సమయంలో ఉపాధ్యాయులు విధులకు దూరంగా ఉండడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆగ్రహం కలెక్టర్ వ్యక్తం చేశారు.

పాఠశాలలో విధులకు హాజరైన ఉపాధ్యాయులు సరస్వతి, రజితలను కలెక్టర్ వివిధ అంశాలపై ప్రశ్నించారు. విద్యార్థుల హాజరు శాతం, ప్రతిరోజూ నిర్వహిస్తున్న తరగతులు, సబ్జెక్టుల బోధన, విద్యార్థుల అభ్యాస స్థాయి, మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి విద్యార్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు.





ఒకటి నుంచి ఐదో తరగతి వరకు మొత్తం 94 మంది విద్యార్థులు ఈ రోజు పాఠశాలకు హాజరైనట్లు తెలుసుకున్న కలెక్టర్, కేవలం ఇద్దరు ఉపాధ్యాయులతో అన్ని తరగతులను ఎలా నిర్వహిస్తున్నా రని ప్రశ్నించారు. ఒకేసారి అనేక తరగతులకు బోధన చేయాల్సి వస్తే విద్యార్థుల అభ్యాసంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, చిన్నారులకు నాణ్యమైన విద్య అందకుండా పోతుందని, ప్రతి తరగతికి సమర్థవంతమైన బోధన అందేలా ఉపాధ్యాయులు విధుల్లో తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. పాఠశాల నుండి జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓతో కలెక్టర్ ఫోన్‌లో మాట్లా డారు. ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన ప్రధా నోపాధ్యాయుడు శంకర్‌తో పాటు ఉపాధ్యాయులు లావణ్య, మానసపై వెంటనే సస్పెన్షన్‌కు సిఫారసు చేస్తూ తగిన నివేది కలను తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలను విస్మరించే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసం రోజురోజుకు పెరుగుతోందని, అలాంటి సమయంలో ఉపాధ్యా యులు తమ బాధ్యతలను మరింత నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. విద్యార్థుల విద్యాభ్యాసంలో అలసత్వం ప్రదర్శించే ఉపాధ్యాయులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా అధికారులు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహి స్తారని, విధుల్లో నిర్లక్ష్యం, క్రమశిక్షణా లోపాలు, అనధికారిక గైర్హాజరు వంటి అంశాలు ఎక్కడ కనిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల అభ్యాస ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, తరగతులను సమయానికి ప్రారంభించి నాణ్య మైన బోధన అందించాలని, ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవం తమైన విద్యాలయాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణకు చెందిన అర్హులకే న్యాయమూర్తులుగా ప్రాధాన్యత ఇవ్వాలి

### కేంద్ర న్యాయశాఖ మంత్రికి వినతి



**ఖమ్మం, జులై 17 (నినాదం) :** తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వ. జక్కుల వంశీ కృష్ణ, ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ అధ్యక్షులు అడ్వ. తాళ్లూరి దిలీప్ చౌదరి, ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ కార్యదర్శి మద్రి ప్రకాశ్ రావు కలిసి కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కి పలు కీలక అంశాలపై వినతిపత్రాన్ని సమర్పించారు. అడ్వ. జక్కుల వంశీ కృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక ఉన్న ప్రధాన లక్ష్యాల్లో ఒకటి తెలంగాణ ప్రజలకు అన్ని రంగాల్లో సముచిత అవకాశాలు కల్పించడమేనని అన్నారు. అందువల్ల తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల్లో తెలంగాణకు చెందిన అర్హత, ప్రతిభ కలిగిన న్యాయవాదులు, న్యాయాధికారులకు ప్రాధాన్యత ఇవ్వడం రాష్ట్ర ప్రజల ఆకాం క్షలకు, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉంటుందని పేర్కొన్నారు.

### ఇస్కాన్ కార్యక్రమాలతో

## హిందువుల్లో ఐక్యత

### రథయాత్రను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 17 (నినాదం) :** ఇస్కాన్ చేపడుతున్న కార్యక్రమాలతో హిందువుల్లో ఐక్యత పెరుగుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నిజామాబాద్ ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథుని రథయాత్రను శుక్రవారం నగరంలోని గంజి కమాన్ వద్ద ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా నిజామాబాద్ ఇస్కాన్ నగరంలో రథయాత్ర నిర్వహించడం అభినందనీయమ న్నారు. వారం రోజులపాటు జగన్నాథుడు, సుభద్రాదేవి, బలరామ కృష్ణుడి ప్రతిమల మండపాన్ని ఏర్పాటు చేసి పూజించడం సంతోషకరమన్నారు. ప్రతి సంవత్సరం ఇస్కాన్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చెందుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల బోధన్ లో ఇస్కాన్ ఆలయాన్ని నిర్మించడానికి స్థల సేకరణ జరిగిందని గుర్తు చేశారు. అలాగే జిల్లా కేంద్రంలోనూ పెద్ద ఆలయం నిర్మించేలా కృషి చేయాలన్నారు. హనుమాన్ జయంతి గణేష్ నిమజ్జనం తర్వాత ఇస్కాన్ రథయాత్రకు ఆదరణ పెరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, నిజామాబాద్ ఇస్కాన్ అధ్యక్షులు సిద్ధ బలరామయ్య, కార్పొరేటర్ లు బంటు ప్రీతి, నాగోల్ల లక్ష్మీనారాయణ, బెల్లాల్ శశాంక్, పసునూరి రాము, ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు సమయ పాలన పాటించాలి

## ఆస్పత్రి తనిఖీ చేసిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**కల్వకుర్తి జులై 17 (నినాదం) :** కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, గర్భిణీలకు అందిస్తున్న ఆరోగ్య సేవలపై సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించిన కలెక్టర్ వైద్యులు, సిబ్బందితో మాట్లాడి రోగులకు అందుతున్న చికిత్స, పరీక్షలు, మందుల లభ్యత, మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి తనిఖీ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి ఏఎన్‌సీ (అంటెనాటల్ కేర్) పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ మహిళలను జిల్లా కలెక్టర్ పలకరించారు. వారి వద్దకు వెళ్లి ఆప్యాయంగా మాట్లాడిన ఆయన, ఏ గ్రామం నుంచి వచ్చారు, ఆసుపత్రికి ఎలా వచ్చారు, ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన గర్భిణీలు తాము బస్సులో ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. దీంతో అక్కడే ఉన్న ఆశా కార్యకర్తలను జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. ప్రభుత్వం గర్భిణీల కోసం ఉచితంగాఅందు బాటులో ఉంచిన 102 అంబులెన్స్ సేవలు ఉన్నప్పటికీ వాటిని ఎందుకు వినియోగించలేదని ఆరా తీశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఏఎన్‌సీ పరీక్షలు, ప్రసూతి సేవలు, ఇతర వైద్య అవసరాల కోసం గర్భిణీ మహిళలను ఆసుపత్రులకు తీసుకువచ్చే ప్రతి సందర్భంలో తప్పనిసరిగా 102 అంబులెన్స్ సేవలను వినియోగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గర్భిణీలకు సురక్షితమైన, సమయానుకూలమైన ఉచిత రవాణా కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా 102 సేవలను అందుబాటులో ఉంచిందని, వాటిని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా గర్భిణీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో వైద్య సేవలు పొందగలరని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో ఆశా కార్యకర్తలు మరింత బాధ్యతతో వ్యవహరించి ప్రతి గర్భిణికి ప్రభుత్వ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఏఎన్‌సీ పరీక్షలు నిర్వహిస్తున్న విభాగాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతిరోజూ ఎంతమంది గర్భిణీలకు ఏఎన్‌సీ పరీక్షలు నిర్వహిస్తున్నారు, నమోదు వివరాలు సక్రమంగా నిర్వహిస్తున్నారా, అవసరమైన పరీక్షలు అన్నీ జరుగుతున్నాయా అనే అంశాలపై రికార్డులను పరిశీలించారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, హైరిస్క్ గర్భిణీలను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులకు సూచించారు. తదుపరి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్యుల అందుబాటు, సిబ్బంది స్పందన, ఆసుపత్రిలో పరిశుభ్రత తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగే విధంగా సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందికి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మహమ్మద్, కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, డాక్టర్ శివరాం, కల్వకుర్తి డిప్యూటీ డీఎంహెచ్‌ఓతో పాటు వైద్యాధికారులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



# పోలీసు క్రీడల్లో సత్తా చాటిన పోలీసులను అభినంధించిన ఎస్పీ

**కామారెడ్డి ప్రతినిధి, జులై 17(నినాదం ):** జాతీయ స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటాలని రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడల్లో సత్తా చాటిన కామారెడ్డి జిల్లా పోలీసు క్రీడాకారులను ఎస్పీ రాజేష్ చంద్ర కోరారు. 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో ఒక స్వర్ణం, రెండు రజతాలు, మూడు కాంస్య పతకాలతో మొత్తం 06 పతకాలు సాధించిన పోలీసు క్రీడా సిబ్బందిని ఎస్పీ శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించి అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ... హైదరాబాద్ మల్కాజ్‌గిరి కమిషనరేట్‌లో జూలై 7 నుండి 9 వం-కు నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో కామారెడ్డి జిల్లా పోలీసు క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబర్చి ఒక స్వర్ణ పతకం, రెండు రజత పతకాలు, మూడు కాంస్య పతకాలతో మొత్తం 06 పతకాలు సాధించి జిల్లా పోలీసు శాఖకు గర్వకారణంగా నిలిచారని ఎస్పీ అన్నారు. పోలీసు విధుల్లో సమర్థతతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శప్రాయమని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక స్థైర్యాన్ని, క్రమశిక్షణను, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, ఇవే లక్షణాలు విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేయడానికి దోహదపడతాయన్నారు. జిల్లా పోలీసు శాఖలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, సిబ్బంది తమ విధులతో పాటు క్రీడల్లోనూ రాణించి జిల్లా, రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి తెలంగాణ పోలీసు శాఖకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఏఆర్ డిఎస్పి ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో జిల్లా నుంచి వివిధ క్రీడల్లో పాల్గొనగా, అందులో ఐదుగురు పోలీసు సిబ్బంది మొత్తం 06 పతకాలు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. పతక విజేతల వివరాలు: ఎన్. ఉత్తేజ్ (పీసీ), కామారెడ్డి పోలీస్ స్టేషన్ – వుషూ (80 కేజీలు) – స్వర్ణ పతకం , బాక్సింగ్ (80 కేజీలు) రజత పతకం పి. బాలరాజు (పీసీ), నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ – రెజ్లింగ్ (ఫ్రీ స్టైల్ – 97 కేజీలు) రజత పతకం. జె. అంకోష్ (పీసీ), డీఏఆర్, కామారెడ్డి – రెజ్లింగ్ (గ్రెకో రోమన్ –87 కేజీలు) – కాంస్య పతకం. ఎన్. ప్రభు (పీసీ), డీఏఆర్, కామారెడ్డి – రెజ్లింగ్ (గ్రెకో రోమన్ – 97 కేజీలు) – కాంస్య పతకం. చి. వినయ్ రెడ్డి (పీసీ), ఎస్ఎస్ నగర్ పోలీస్ స్టేషన్ – కరాటే (60 కేజీలు) – కాంస్య పతకంభవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించి కామారెడ్డి జిల్లా, తెలంగాణ పోలీసు శాఖకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, పతక విజేత పోలీసు క్రీడాకారులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## నీటిని ఆదా చేద్దాం.... భావితరాలకు భద్రత కల్పిద్దాం మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్



**వైరా, జూలై 17( నినాదం) :** "నీటిని ఆదా చేద్దాం..... భావితరాలకు భద్రత కల్పిద్దాం " అనే నినాదంతో ప్రజలందరూ వర్షపు నీటి సంరక్షణ చర్యల్లో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో "జల్ సంచయ్ జన్ భాగీదారి (జే.ఎస్.జే.బి) 3.0" కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతిపౌరుడు తనవంతు బాధ్యతగా పాల్గొనాలని, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, వ్యాపారసంస్థలు, స్వచ్ఛందసంస్థలు, యువత అందరూ చురుకుగా పాల్గొని వర్షపు నీటిసంరక్షణ చర్యలను చేపట్టాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, నీటివృథాను నివారించాలని, భూగర్భజలాలను పెంపొందించాలని, చెరువులను పరిరక్షించాలని, ప్రతిఇంటిలో వర్షపు నీటిసంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటివద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టం పెరుగుటకు, భవిష్యత్ తరాలకు తగిన నీటి భద్రత కల్పించుటకు మరియు పర్యావరణ పరిరక్షణకు మనమందరం తోడ్పడ వచ్చన్నారు. ప్రతి నీటి బొట్టు అమూల్యమైనదని, భవిష్యత్తరాలకు నీటిభద్రతను కల్పించాలంటే ప్రతిపౌరుడు బాధ్యతతో వ్యవహరించి నీటిసంరక్షణలో భాగస్వామి కావాలన్నారు. ప్రజల సహకారంతోనే ఈకార్యక్రమం విజయవంతమవుతుందని, అందరూ స్వచ్ఛందంగా పాల్గొని "జల్ సంచయ్ జన్ భాగీధారి" అనే ప్రజాఉద్యమాన్ని విజయవంతంచేయడానికి వైరామున్సిపాలిటీతో కలిసి ప్రతిపౌరుడు స్వచ్ఛందంగా పాల్గొని నీటిసంరక్షణకు కట్టుబడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, మున్సిపాలిటీ మేనేజర్ శ్రీధర్, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## వృత్తి పనిముట్లు అందించి జీవనోపాధి మెరుగుపరచాలి..



**ఆర్మూర్,జులై 17( నినాదం):** బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలం లోని పోచంపాడు గ్రామ శివారులో గల శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద గల జాతీయ చేపల ఉత్పత్తి కేంద్రం సమీపంలో శుక్రవారం జిల్లా ఏ.డి నాగులు ఎఫ్. డి. ఓ .దామోదర్ ఆధ్వర్యంలో,మత్స్యకారుల అవగాహన సదస్సు నిర్వహించారు. వారికి అవసరమయ్యే వృత్తికి గల పనిముట్ల గురించి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. నిజామాబాద్ జిల్లా గంగపుత్ర నాయకులు సోన్ నారాయణ మాట్లాడుతూ, కనీసం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 2,000 మంది కుల వృత్తి పై ఆధారపడి జీవనం కొనసాగిస్తూ జీవిస్తున్నారని ఆయన తెలియజేశారు. వారి జీవనోపాధి మెరుగు పడేందుకు ఉపయోగపడేలా,వృత్తి పనిముట్లు సకాలంలో అందజేస్తే జీవన ఉపాధి మెరుగుపరుస్తదని అధికారులకు విన్నవించారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టులో చేపలు పట్టే సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మీటింగ్ ను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

### గర్గుల్ జెడ్పీహెచ్ఎస్‌లో

# మధ్యాహ్న భోజనంపై తనిఖీ

### భిక్నూర్‌లో ధాబాలు,రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు. కామారెడ్డి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జి.విక్రమ్.

**కామారెడ్డి రూరల్,జూలై 17 ( నినాదం ) :** కామారెడ్డి జిల్లాలో ఆహార భద్రత,పరిశుభ్రత ప్రమాణాల అమలులో భాగంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జి. విక్రమ్ శుక్రవారం గర్గుల్ జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించిన ఆయన,వంట తయారీ సమయంలో పరిశుభ్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వంటశాల పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. అనంతరం భిక్నూర్ పట్టణంలోని పలు ధాబాలు,హోటళ్లు,రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచిన పాడైన, వినియోగానికి అనర్హమైన ఆహార పదార్థాలను గుర్తించి వాటిని ధ్వంసం చేయించారు. రెస్టారెంట్ యజమానులకు పరిశుభ్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, సరైన పెస్ట్ మేనేజ్‌మెంట్ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ప్రతి ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ (ఎఫ్ఎస్ ఎస్ఏఐ) పొందాలని,లైసెన్స్ లేకుండా ఆహార వ్యాపారం నిర్వహించరాదని హెచ్చరించారు. ఆహార భద్రత నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జి. విక్రమ్ స్పష్టం చేశారు.



# రేవంత్ రెడ్డి విద్యార్థులు యువతను మోసం చేస్తుండు

## ఇందూర్ రణభేరి లో ఎంపీ అర్వింద్ ధర్మపురి

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 17 (నినాదం) :** విద్యార్థులు, యువతకు అవసరమైన సంక్షేమ పథకాలు బంద్ చేసి సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడని నిజామాబాద్ పార్లమెంట్ ధర్మపురి అర్వింద్ అన్నారు. శుక్రవారం ఫీజు రీయెంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ బీజేపి, బీజేవైయం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో ఇందూర్ రణభేరీ నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ ఫీజురీయెంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకపోతే ఒక జనరేషన్ కతం అవుతుందని, ఉన్నత చదువులు చదివిన ఎక్కిన నిచ్చిన ఒక్కసారి కూలిపోతుందని ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజలు కలిసి కొట్లాడాలని పిలుపునిచ్చారు. సీఎంగా గెలిచిన తర్వాత 10 వేల కోట్లు, 2 వేల కోట్ల కొత్త బకాయిలను యువ వికాసం పథకం కు ముందే క్లియర్ చేస్తామని అన్నారని, ఆగస్టు లోపల ఫీజు బకాయిల అడగవద్దని యాజమాన్యాల ను కోరినా ప్రభుత్వం ఒక్కరూపాయి విదిల్చింది లేదన్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే విద్యార్థులు రేవంత్ రెడ్డిని బొంద పెడతారన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తే... రేవంత్ ఆగమాగం చేస్తుండని రేవంత్ కేసీఆర్ కంటే పెద్ద డిజాస్టర్ అన్నారు. తనకు ఇప్పటికే నిజామాబాద్ ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఫోన్ చేసి రేవంత్ రెడ్డికి 40 శాతం కమిషన్ ఇవ్వడానికి సిద్ధమని అరవింద్ తెలిపారు. రాయదుర్గంలో కోట్లరూపాయాల భూములు అమ్మి సొమ్ము చేసుకుని విద్యార్థులకు మాత్రం ఫీజు రీయెంబర్స్ మెంట్ కు నిధులు లేవనడం విడ్డూరమన్నారు.






ఎడ్యుకేషన్ లేని ఎడ్యుకేషన్ మంత్రి రేవంత్ రెడ్డి అని, ముగ్గురు వివిధ సంక్షేమ మంత్రులు ఉండగా రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ కోసం అల్లాడుతుంటే రేవంత్ రెడ్డి పుట్ బాల్ అడుతున్నారని, మనుమడికి పూరిలు చేస్తున్నారని అని ఎద్దేవా చేశారు. ఫీజు రియెంబర్స్ మెంట్ అనేది నా కుటుంబానికి చాలా దగ్గర అయిన అంశమని ఇందూర్ గడ్డ మీద పుట్టింది ఫీజు రియంబర్స్ మెంట్ అని ఎంపీ అరవింద్ అన్నారు. నాటి సీఎం రాజశేఖర్ రెడ్డి ని తన తండ్రి ఎలా ఒప్పించాడో గుర్తు చేసుకున్నారు. నేడు ఇందూర్ గడ్డ మీద మొదలైన ఉద్యమం ఫీజు రీయెంబర్స్ మెంట్ బకాయిలు కోసం ఉద్యమం అనాటి యాది గుర్తుకు వచ్చిందన్నారు. ఇందూర్ గడ్డకు సాఫ్ట్‌వేర్‌లో అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిఇఓలు, యువత రుణపడి ఉండాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ చీఫ్ డి శ్రీనివాస్ ఆలోచన మేరకు ఉన్నత విద్య కోసం ఫీజు రియంబర్స్ మెంట్ అమలులోకి వచ్చిందన్నారు. 2004 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తరువాత పీసీసీ చీఫ్ డిఎస్ ఎన్నికల మేనిఫెస్టో అమలుకు సీఎం రాజశేఖర్ రెడ్డిని ఒప్పించారని గుర్తు చేశారు. నాటి ఫీజుల కారణంగా బడుగు , బలహీన వర్గాలు, మైనార్టీలు, దళితులు, గిరిజనులతో పాటు పేద అగ్రవర్ణాల పేదలు ఉన్నత విద్యా దూరమై డిగ్రీ చదువులకు పరిమితమయ్యారన్నారు. అప్పటి పెద్దలు డీఎస్ ఆలోచన మేరకు రాష్ట్ర స్థితిగతులను మార్చి, దేశ జిడిపి మార్చిన స్కీం ఇది అన్నారు. రేవంత్ పాలనలో విద్యార్థులకు, యువతకు గడ్డు కాలం వచ్చిందన్నారు. కరప్షన్ లేని సర్కార్ రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ పీఎం మోదీ ఆధ్వర్యంలో తెలంగాణలో ఏర్పడుతుందన్నారు. తెలంగాణలో బీజేపీ సర్కార్ తోనే విద్యార్థులు, యువత వికాసం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డితో పాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి తోపాటు కార్పొరేటర్లు, బీజేవైఎం, బీజేపి, ఎబివిపి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోసూరి రమేష్‌గౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**ఖమ్మం జులై17(నినాదం ):** సుడా మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోసూరి రమేష్ గౌడ్ మృతి పట్ల ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రి టౌన్ ఏరియా పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని కోసూరి స్వగృహానికి వెళ్లి రమేష్ గౌడ్ భౌతిక కాయని సందర్శించి తిలక్ నివాళులర్పించారు. రమేష్ గౌడ్ మరణం పార్టీకి, స్థానిక ప్రజలకు తీరని లోటని ఆయన పేర్కొన్నారు. రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ఈ కష్ట సమయంలో భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు గుండె నిబ్బరాన్ని, మనో ధైర్యాన్ని ప్రసాదించాలని తిలక్ ఆకాంక్షించారు. కోసూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తిలక్‌లి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దేవత శంకర్ నాయక్ , నాయకులు తోళ్ళ కుటుంబరావు , నల్లపు శ్రీనివాసరావు , దేవత దివ్య తదితరులు పాల్గొన్నారు .



# సర్పంచ్ కుటుంబానికి ఆర్థిక సాయం

**ఆర్మూర్ , జులై 17(నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలం లోని తాళ్ళ రాంపూర్ గ్రామ సర్పంచ్ బెజ్జరం పావని ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబ సభ్యులను ఉపసర్పంచ్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తీక్, జిల్లా లోని పలువురు ఉపసర్పంచ్ ఫోరమ్ మండల అధ్యక్షులు,ఉపసర్పంచ్ లతో కలిసి శుక్రవారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ శానుభూతిని తెలియజేశారు. అనంతరం ఉప సర్పంచ్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు ఇస్సాపల్లి మహేష్, ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడ్ దయానంద్, ఏర్గట్ల మండలం ఫోరమ్ అధ్యక్షుడు ఆశీరెడ్డి హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఉపసర్పంచ్ ల ఫోరమ్ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో రూ. 31వేల ఆర్థిక సహాయాన్ని బాధిత చెందిన మహిళ సర్పంచ్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. పిల్లలను బాగా చూసుకోవాలని అయన పావని భర్త భానుకు సూచించారు. అయన వెంట ఉపసర్పంచ్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు ఇస్సాపల్లి మహేష్, జిల్లా ఫోరమ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూడ్ దయానంద్, ఆయా మండలాల ఫోరమ్ అధ్యక్షులు ఆశీరెడ్డి హన్మంత్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, సామా శ్రీనివాస్ రెడ్డి, శశిధర్, వసంత్ రావు నాయక్,ఇస్సాపల్లి రాజు, కేతిరెడ్డి నర్సారెడ్డి,పలు గ్రామాల ఉపసర్పంచ్ లు చాట్ల జనార్దన్, సున్నపు శ్రీనివాస్ ముదిరాజ్,లోలపు రాజు, బొల్లపల్లి సుమన్ గౌడ్, ద్యాగ ప్రసాద్,అమ్ము నాయక్, అఖిల్ నాయక్, గంగా ప్రసాద్,తదితరులు, పాల్గొన్నారు.



# ధరణి అక్రమాలపై సిట్

ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు పన్నులు, ఇతర వనరుల ద్వారా వచ్చే నిధులు, సొంత ఆదాయంప్రభుత్వ ట్రెజరీలో జమ అయ్యేవి. దీనివల్ల అత్యవసర గ్రామ వికాస పనులకు నిధులు డ్రా చేయడం సర్పంచులు లేదా స్థానిక అధికారులకు ఆలస్యమయ్యేది. ఈ ఇబ్బందులను తొలగిస్తూ, ఇకపై గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ట్రెజరీతో సంబంధం లేకుండా నేరుగా సదరు గ్రామ పంచాయతీ బ్యాంక్ ఖాతాలోనే జమ చేసుకునేలా చట్ట సవరణకు ఆమోదం లభించింది. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరగడానికి వీలవుతుంది. ఈ చట్ట సవరణను తక్షణమే అమలుల్లోకి తీసుకువచ్చేందుకు వీలుగా ప్రభుత్వం త్వరలోనే ప్రత్యేక ఆర్డినెన్స్‌ను జారీ చేయనుంది. ఈ సమావేశంలో దేవాదుల, చిన్న కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల అంచనా వ్యయాలను పెంచాలని క్యాబినెట్ నిర్ణయించింది. మరోవైపు, మంత్రి మండలి నిర్ణయంతో సిట్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. సిట్ ద్వారా భూ రికార్డుల మార్పులు, అక్రమ మ్యుటేషన్లపై విచారణ చేపట్టాలని భావిస్తోంది. ప్రభుత్వ, అసైన్డ్, వక్ఫ్, దేవాదాయ భూముల లావాదేవీలపైనా ప్రత్యేక దృష్టి సారించనుంది. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అవసరమైతే మాజీ అధికారులు, బాధ్యులకు నోటీసులు జారీ చేయాలని భావిస్తోంది. సాంకేతిక అంశాలపై నిపుణుల సహకారంతో దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించింది. ధరణి ద్వారా జరిగిన భూ వివాదాలన్నింటిపైనా వివరాల సేకరణకు కసరత్తు చేస్తోంది. అక్రమంగా లబ్ధి పొందిన వారిపై కేసులు నమోదు చేయాలని నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు, సంబంధిత పత్రాల పరిశీలనను ప్రారంభించాలని తీర్మానించింది. సిట్ ద్వారా ధరణి అక్రమాలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రయత్నాలను ప్రభుత్వం ముమ్మరం చేసింది.

# తెలంగాణకు మిషన్ K-100

**మిషన్–2 : నగదు ప్రవాహం – అద్దె భారం తగ్గింపు**

నిల్వలో ఉన్న ధాన్యాన్ని వేగంగా తరలించడం ద్వారా నగదు ప్రవాహాన్ని పెంచడం, గోదాముల అద్దె భారం తగ్గించడం ఈ లక్ష్యంలోని ప్రధాన అంశాలు.

**మిషన్–3 : ఆర్థిక బలోపేతం**

కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడీలు, రవాణా చార్జీలు, ఇతర బకాయిలను త్వరితగతిన రాబట్టి శాఖ ఆర్థిక స్థితిని బలోపేతం చేయనున్నారు. ఈ అంశంపై వచ్చే వారం ఎఫ్‌సీఐ అధికారులు, జిల్లా మేనేజర్లతో ప్రత్యేక ప్రాంతీయ వర్క్‌షాప్ నిర్వహించనున్నారు.

**మిషన్–4 : కొనుగోలు కేంద్రాల ఆధునీకరణ**

అధికంగా ధాన్యం సేకరణ జరిగే ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లలో ఆటోమేటెడ్ ప్యాడీ క్లీనర్లు, బ్యాగింగ్ యంత్రాలు, స్టాకర్లు ఏర్పాటు చేసి కార్మికులపై ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు రైతులకు వేగవంతమైన సేవలు అందించనున్నారు.




**మిషన్–5 : రవాణా పర్యవేక్షణ**

ధాన్యం రవాణాలో జాప్యాలను నివారించేందుకు వాహనాల సంఖ్యను పెంచడంతో పాటు అన్ని లారీలకు జీపీఎస్ ఆధారిత వాహన స్థాన నిర్ధారణ వ్యవస్థ (VLTS) ఏర్పాటు చేసి మార్కెట్ యార్డుల నుంచి రైస్ మిల్లుల వరకు ధాన్యం కదలికను నిరంతరం పర్యవేక్షించనున్నారు. పౌరసరఫరాల కమిషనర్ పర్యవేక్షణలో రాష్ట్ర ప్రభుత్వం, ఎఫ్‌సీఐ సంయుక్తంగా ఈ ఐదు అంశాలపై కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేస్తుండటంతో రాబోయే ధాన్యం కొనుగోలు సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు సిద్ధమవుతోంది.

# కర్రతో తండ్రి దాడి: కొడుకు మృతి

**మచిలీపట్నం,జులై17(నినాదం):**

మచిలీపట్నంలోని మంగినపూడి బొట్లవానిపాలెంలో దారుణం జరిగింది. క్షణికావేశంలో కన్నకొడుకుపై తండ్రి కర్రతో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన కొడుకు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. రామ్మోహన్ రావు అనే వ్యక్తి బొట్లవానిపాలెంలో భార్య, కొడుకు కళ్యాణ చక్రవర్తి(30)తో కలిసి జీవిస్తున్నారు. అయితే గత రాత్రి తల్లి, కొడుకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇద్దరి మధ్య గొడవ తీవ్రస్థాయికి చేరడంతో వారికి సర్ది చెప్పేందుకు రామ్మోహన్ రావు యత్నించాడు. ఎంతకీ గొడవ ఆపకపోవడంతో క్షణికావేశంలో పక్కనే ఉన్న కర్రతో కుమారుడిపై తండ్రి దాడి చేశాడు. తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగి ఘటనాస్థలంలోనే చక్రవర్తి చనిపోయాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తండ్రి చేతిలో కొడుకు దుర్మరణం చెందిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# బాలికను బెదిరించి అత్యాచారం

**నల్లగొండ,జులై17(నినాదం):**

ఓ బాలికపై ఇద్దరు యువకులు అత్యాచారం చేసిన ఘటన నల్లగొండ జిల్లాలో చోటుచేసుకుంది. నిందితులిద్దరూ చిన్నారిని బెదిరించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడటంతో ఆమె గర్భం దాల్చింది. ఈ ఘటనపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నల్లగొండ జిల్లా అనుముల మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. కొంతకాలంగా నిందితులిద్దరూ చిన్నారిని బెదిరించి లైంగిక దాడికి తెగబడుతున్నారు. పాఠశాలకు వెళ్లే బాలికకు తొలుత ఓ యువకుడు మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడు. అనంతరం ఆమెపై పలుమార్లు అత్యాచారం చేశాడు. ఆ తర్వాత మరో యువకుడికి ఈ విషయం తెలిసింది. దీంతో అందరికీ చెబుతానంటూ బెదిరింపులకు దిగాడు. ఎవరికీ చెప్పకుండా ఉండాలంటే తాను చెప్పినట్లు వినాల్సిందేనని హెచ్చరించాడు. ఆపై అతను కూడా బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇలా కొంత కాలం జరిగిన తర్వాత చిన్నారి గర్భం దాల్చింది. విషయం ఇంట్లో తెలియడంతో చిన్నారిని తల్లిదండ్రులు గట్టిగా నిలదీశాడు. దీంతో అసలు విషయాన్ని ఆమె వెల్లడించింది. వెంటనే పోలీసులను బాధిత తల్లిదండ్రులు ఆశ్రయించారు. తమ కుమార్తెకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. దీంతో ఇద్దరు నిందితులపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అనంతరం నిందితుల కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. మరోవైపు యువకులు చేసిన పనికి గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించి చిన్నారుల మాన, ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

# 130వ సవరణ బిల్లును వాయిదా వేసిన కేంద్రం

బిల్లుపై అధ్యయనం చేస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) తన నివేదిక సమర్పణకు మరికొంత సమయం కావాలని కోరడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్లమెంట్ అనెక్స్‌లో బీజేపీ ఎంపీ, జేపీసీ చైర్‌పర్సన్ అపరాజిత సారంగి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కమిటీ సమావేశంలో బిల్లుపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, న్యాయపరమైన చిక్కులు, రాజ్యాంగపరమైన అంశాలను పరిశీలించేందుకు మరింత సమయం అవసరమని కమిటీ అభిప్రాయపడింది. ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు, అరెస్టుల అంశానికి సంబంధించి కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చింది. బిల్లు ప్రకారం.. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు వంటి ప్రజాప్రతినిధులు 30 రోజుల పాటు జైలులో ఉండి బెయిల్ పొందలేని పరిస్థితి ఏర్పడితే పదవులు కోల్పోయే విధంగా నిబంధనలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదన దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు కారణమైంది. ప్రతిపక్షాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించగా.. అధికార పక్షం మాత్రం పాలనలో పారదర్శకత, నైతికత పెంచేందుకు ఈ మార్పులు అవసరమని వాదిస్తోంది.

# ప్రయాణికుల్లో రెండో తరగతి సరికాదు

ప్రయాణికులను అలా పిలవడం రాజ్యాంగం కల్పించిన సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమని, ఇది గత చరిత్రలోని వర్గ విభజనలను గుర్తు చేస్తోందని ధర్మాసనం తీవ్రంగా ఆక్షేపించింది. ఒక రైలు ప్రమాద బాధితురాలికి రూ. 8 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించిన కోర్టు.. ప్రమాద సమయంలో టికెట్ పోయినంత మాత్రాన పరిహారాన్ని నిరాకరించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. బాధిత కుటుంబాలు అఫిడవిట్ ఇస్తే సరిపోతుందని, సదరు ప్రయాణికుడికి టికెట్ లేదని నిరూపించాల్సిన బాధ్యత పూర్తిగా రైల్వే శాఖదేనని స్పష్టం చేసింది. రైల్వే ప్రమాద పరిహార చట్టాలను మానవతా దృక్పథంతో, ఉదారంగా అమలు చేయాలని ధర్మాసనం హితవు పలికింది. భద్రతా నిబంధనలు కాగితాల్లో బాగున్నా.. క్షేత్రస్థాయిలో అమలు లోపించిందని అసంతృప్తి వ్యక్తం చేసింది. రైల్వేల్లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయడం ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా, రైల్వే భద్రతను కూడా మెరుగుపరచవచ్చని కోర్టు సూచించింది. అదే సమయంలో ప్రయాణికులు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని, ప్రాణాలకు తెగించి ఫుట్‌బోర్డ్ ప్రయాణాలు చేయవద్దని ధర్మాసనం హెచ్చరించింది.

# దమ్ము పేట కోర్టు సమస్యలు పరిష్కరించండి

ఖమ్మం : జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని దమ్మపేట బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైదరాబాద్‌లోని రాష్ట్ర హైకోర్టులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోర్ట్‌ఫోలియో న్యాయమ0ర్తులు జస్టిస్ జె.శ్రీనివాసరావు, జస్టిస్ కె.శరత్‌లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దమ్మపేట కోర్టులో నెలకొన్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

# 60శాతం సర్ డిజిటైజేషన్ పూర్తి

సర్ ప్రక్రియపై బీఎల్వోలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. శిబిరాల వద్ద వివిధ పార్టీలకు చెందిన వారు ఉండటాన్ని గమనించి.. మీకు పార్టీ నుంచి గుర్తింపు కార్డులు ఏమైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. సర్ గడువు పొడిగింపు తేదీని దృష్టిలో పెట్టుకొని ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం, పట్టణ ప్రాంతాల్లో 45 శాతం అయిందని తెలిపారు. పీఎల్వో, బీఎల్వోల సహకారంతో సర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఎన్యూమరేషన్ పత్రాలు అందకపోతే.. సూపర్ వైజర్‌లను అడిగి తీసుకోవాలన్నారు.

# నీటి సంపులో దూకి తల్లీ బిడ్డల ఆత్మహత్య

**నాగర్‌కర్నూల్ ,జూలై17(నినాదం):**

నాగర్‌కర్నూల్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్యకు పాల్పడింది. వెల్దండ మండలం పోతేపల్లిలో ఈ ఘటన జరిగింది. ఎనుముల శిరీష (23) తమ ఇంటి ఆవరణలో ఉన్న నీటి సంపులో కుమార్తె మానశ్రీ (3), కుమారుడు వర్షిత్ (4 నెలలు )ను పడేసి.. ఆపై తానూ అందులోకి దూకేసింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పిల్లలతో కలిసి శిరీష బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణంగా తెలుస్తోంది.

# పిల్లలను బావిలోకి తోసి తల్లి ఆత్మహత్య

**రంగారెడ్డి,జూలై17(నినాదం):**

రంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. శంకర్‌పల్లి మండలం కొత్తపల్లిలో ఇద్దరు పిల్లలను బావిలో తోసి, తల్లి ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా తాండూర్‌కు చెందిన వసంత (35), సుధాకర్ దంపతులు కొత్తపల్లికి వచ్చి స్థిరపడ్డారు. వీరికి ఇద్దరు పిల్లలు. కూతురు (15), కొడుకు (10) ఉన్నారు. అయితే భార్యాభర్తల మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం రాత్రి గొడవ జరగడంతో ఇద్దరు పిల్లలను తీసుకుని వసంత బయటకు వచ్చేసింది. అనంతరం ఊరి చివర ఉన్న బావిలో ఇద్దరు పిల్లలను తోసేసింది. అనంతరం తాను బావిలో దూకి బలవన్మరణానికి పాల్పడింది. అయితే బావిలో తోసినప్పుడు బాలుడు చెట్టు కొమ్మకు చిక్కుకోవడంతో ప్రాణాలతో బయటపడినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రియుడు మోసం చేశాడని..

**ఒంగోలు,జూలై17(నినాదం):**

ఎనిమిదేళ్లుగా ప్రేమించిన యవకుడు మోసం చేయడంతో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని తట్టుకోలేకపోయింది. తనను కాదని వేరే అమ్మాయితో పెళ్లికి సిద్ధమవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో బాధిత కుటుంబసభ్యులు ప్రియుడు ఇంటి ముందు ఆందోళనకు దిగారు. మృతురాలి మెడలో తాళికట్టి న్యాయం చేయాలని నిరసన చేపట్టారు. ఏపీలోని ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం పొందురులో ఈ ఘటన చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం చినకొండ్రుపాడు గ్రామానికి చెందిన అడ్డగళ్ల కీర్తి (24) ముంబైలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తోంది. ఆమెకు ఖతార్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న పొందూరుకు చెందిన పాపినేని సాయి అనే యువకుడితో 8 ఏళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. అదికాస్త ప్రేమగా మారడంతో పెళ్లి కూడా చేసుకోవాలని అనుకున్నారు. అయితే వారం కిందట సాయికి అతని కుటుంబసభ్యులు వేరే అమ్మాయితో పెళ్లి నిశ్చయించారు. ఈ విషయం తెలిసిన కీర్తి ముంబై నుంచి నాలుగు రోజుల కిందట ఒంగోలు వచ్చి సాయి తల్లిదండ్రులను కలిసింది. సాయితో వివాహం చేయాలని కోరింది. అయితే అందుకు సాయి కుటుంబసభ్యులు నిరాకరించారు. అంతేకాకుండా బెదిరింపులకు దిగారు. దీంతో సాయిని మరిచిపోవాలని ఆమె తల్లిదండ్రులు నచ్చజెప్పారు. అనంతరం కీర్తి ముంబైకి వెళ్లిపోయింది. ప్రియుడు చేసిన మోసాన్ని తట్టుకోలేక ఈ నెల 14వ తేదీన ముంబైలో ఉరేసుకుంది. ఈ ఘటనపై ముంబై పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని కీర్తి కుటుంబసభ్యులకు గురువారం అప్పగించారు. కీర్తి సూసైడ్‌తో తీవ్ర ఆగ్రహానికి గురైన ఆమె కుటుంబసభ్యులు, బంధువులు పొందూరులోని సాయి ఇంటి వద్ద ఆందోళన చేపట్టారు. కీర్తి మృతదేహాన్ని ఇంటి వరండాలో ఉంచి తమకు న్యాయం చేయాలని నిరసన తెలిపారు. సాయి చేత మృతురాలి మెడలో తాళి కట్టించి, అంత్యక్రియలు నిర్వహించాలని పట్టుబట్టారు. ఆ సమయంలో సాయి ఇంట్లో ఎవరూ లేరు. విషయం తెలుసుకున్న టంగుటూరు పోలీసులు వచ్చి దీనిపై సాయి బంధువులు, కీర్తి బంధువులతో చర్చించారు. అనంతరం సాయి బంధువులు కలగజేసుకుని తమ సంప్రదాయం ప్రకారం మృతదేహానికి అంత్యక్రియలు పూర్తిచేశారు. కాగా, కీర్తి ఆత్మహత్య గురించి తెలుసుకుని సాయి ఖతార్‌కు వెళ్లిపోయాడని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది.

# ప్రేమను నిరాకరించిందని యువతి హత్య

**బెంగళూరు,జూలై17(నినాదం):**

తన ప్రేమను నిరాకరించిందని ఉన్మాదిగా మారిన యువకుడు.. రద్దీగా ఉండే బస్టాండ్‌లో యువతిని దారుణంగా హత్య చేశాడు. కర్నాకటలో ఈ దుర్ఘటన జరిగింది. బాధితురాలు లావణ్యకు నిందితుడు చేతన్ వరసకు బంధువు అవుతాడని సమాచారం. అతను కొంతకాలంగా లావణ్యను ప్రేమిస్తున్నానంటూ వెంటపడుతుండగా, ఆమె అతని ప్రేమను నిరాకరించింది. దాంతో పగ పెంచుకున్న చేతన్, బంట్వాల్‌లోని రద్దీగా ఉండే కేఎసఆర్‌టీసీ బస్ స్టాండ్‌లో ప్రయాణికులు అందరూ చూస్తుండగానే లావణ్యపై దాడి చేసి ప్రాణాలు తీశాడు. బహిరంగ ప్రదేశంలో జరిగిన ఈ క్రూరమైన హత్య సంఘటన స్థానిక ప్రజలను షాక్‌కు గురి చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి విచారణ ప్రారంభించారు. హత్యకు గల ఖచ్చితమైన కారణాల గురించి వివరాలను సేకరిస్తున్నారు. హత్య చేసిన వెంటనే దుండగుడు పారిపోయాడు. అతని కోసం అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడు చేతన్‌ను త్వరగా గుర్తించి.. కఠినమైన శిక్షపడేలా చేస్తామన్నారు అధికారులు. బంట్వాల్ ప్రాంతంలో రద్దీగా ఉండే బస్టాండ్‌లో ఈ ఘటన చోటు చేసుకోవడంతో చర్చనీయాంశంగా మారింది.

# నగదురహిత వైద్య సేవలకు శ్రీకారం

అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు. ప్రీ ఆథరైజేషన్ నుంచి క్లెయిమ్ సెటిల్‌మెంట్ వరకు ప్రక్రియ మొత్తం పూర్తిగా డిజిటల్ విధానంలో కొనసాగనుంది. ఉద్యోగులు, పెన్షనర్ల భాగస్వామ్యంతో ట్రస్ట్ ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌కు సమానంగా ప్రభుత్వం కూడా వాటా ఇవ్వనుంది. దీని అమలు కోసం రాష్ట్రంలో ప్రస్తుతం 12 వెల్‌నెస్ సెంటర్లు ఉండగా.. త్వరలో మరో 24 వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు.

# మారుతున్న మహారాష్ట్ర రాజకీయం

**ముంబై,జులై17(నినాదం):**

మహారాష్ట్ర రాజకీయాలు రంజుగా సాగుతున్నాయి. అధికార ఎన్‌డిఏ తనకు అనుకూలంగా పరిస్థితులను మార్చుకుంటోంది. అలాగే ఎన్సీపీని బలోపేతం చేసి అంటే రెండు వర్గాలను కలిపి దగ్గరకు తీసుకోవాలని చూస్తోంది. శరద్ పవార్ కూతురు సుప్రియా సులఅేకు మంత్రి పదవిఇ కట్టబెట్టడం ఖాయంగా కనిపిస్తోంది.ఇకపోతే ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేన ఇప్పటికే బలహీన పడింది. ఇదంతా ఒక ఎత్తయితే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సీపీ)లో ఉత్కంఠ నెలకొనడంతో మహారాష్ట్ర రాజకీయం మరింత ముదురుతోంది. అధికార కూటమికి చెందిన అజిత్ పవార్ వర్గం ఎన్‌సీపీలో, శరద్ పవార్(ఎస్పీ) నేతృత్వంలోని ఎన్‌సీపీ(ఎస్‌పీ)లో అంతర్గత పరిణామాలు వేగంగా మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో జరిగిన వరుస భేటీలు ఆ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తెరతీస్తున్నాయి. ఎన్‌సీపీ సీనియర్ నేతలు ప్రజాఫుల్ పటేల్, సునీల్ తట్కరే ఇటీవల సీఎం ఫడణవీస్‌ను కలవడం కూడా చర్చనీయాంశమైంది. ఆ మరుసటి రోజే డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ కుమారుడు, ఎంపీ పార్థ్ పవార్ కూడా ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ భేటీలపై అధికారికంగా ఎలాంటి సమాచారం అందకపోయినా.. రాజకీయంగా మాత్రం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక.. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ప్రజాఫుల్ పటేల్, సునీల్ తట్కరేలు ప్రస్తుతం పార్టీ వ్యవహారాల్లో తమకు ప్రాధాన్యం తగ్గిందనే అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అజిత్ పవార్ మరణానంతరం.. ఆయన సతీమణి సునేత్ర పవార్ పార్టీ బాధ్యతలు చేపట్టగా, కుమారుడు పార్థ్ పవార్ కూడా పార్టీ వ్యవహారాల్లో ఎక్కువగా కల్పించుకుంటుండంతో కొందరు సీనియర్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే.. పార్టీని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ప్రజాఫుల్ పటేల్ ఇటీవల బహిరంగంగా అనడం ఈ వాఖ్యలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. మరోవైపు పార్టీ జాతీయ కార్యదర్శి సచ్చిదానంద్ సింగ్.. సునేత్ర పవార్‌ను పార్టీ అధ్యక్షురాలిగా నియమించడాన్ని ప్రశ్నిస్తూ, ఆ ఎన్నిక చెల్లదని బహిరంగంగా వ్యాఖ్యానించడమ పార్టీలో అసంతృప్తిని బయటపెట్టింది. మరోవైపు.. ఎస్పీ వర్గానికి చెందిన సీనియర్ నేత జయంత్ పాటిల్ కూడా ఇదే సమయంలో సీఎం ఫడణవీస్‌ను కలవడం రాజకీయ చర్చలకు మరింత ఊతమిచ్చింది. ప్రత్యర్థి వర్గాలకు చెందిన ముగ్గురు కీలక నేతలు ఏకకాలంలో ఇలా సీఎంను కలవడం వెనుక రాజకీయ ప్రాధాన్యం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. యితే.. ఈ సమావేశాలు పూర్తిగా పాలనా అంశాలకే సంబంధించినవని సునీల్ తట్కరే స్పష్టం చేశారు. ఇందులో రాజకీయ కోణమేవి లేదని, విలీనంపైనా ఎలాంటి చర్చ జరగలేదని ఆయన చెప్పారు. అజిత్ పవార్ జీవించి ఉన్న సమయంలోనే రెండు ఎన్‌సీపీ వర్గాల విలీనంపై చర్చలు జరిగాయని, ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనలేవి లేవని పేర్కొన్నారు. మరోవైపు, ప్రజాఫుల్ పటేల్, సునీల్ తట్కరేలు శరద్ పవార్ వర్గానికి చెందిన కొందరు నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే శరద్ పవార్ వర్గం ఈ వార్తలను ఖండించింది. తమ పార్టీ ఇప్పటికీ ఇండియా కూటమితోనే కొనసాగుతోందని ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే స్పష్టం చేశారు. అధికారికంగా ఎలాంటి నిర్ణయం వెలువడకపోయినా, వరుస భేటీలు, పార్టీల్లో పెరుగుతున్న అసంతృప్తి, విలీనం లేదా రాజకీయ పునర్వ్యవస్థీకరణపై వినిపిస్తున్న ప్రచారం మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# ఏపీలో 12 కొవిడ్ కేసులు

**అమరావతి, జులై 17(నినాదం):**

రాష్ట్రంలో కొవిడ్ కేసులు చెదురుమొదురుగా బయటపడ్డాయి జూన్ 26 నుంచి జులై 16 వరకు మొత్తం 12 మంది కోవిడ్ వైరస్ బారిన పడ్డారు. వీరిలో నలుగురు మృతి చెందారు. వీరికి అంతకుముందే తీవ్రమైన బీపీ, షుగర్, కిడ్నీ, ఇతర తీవ్ర వ్యాధులతో బాధపడుతున్నారని వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది తొలి కొవిడ్ కేసు జూన్ 26న కడప జిల్లాలో నమోదైంది. జులై 1 నుంచి 16 వరకు మరో 11 కేసులు బయటపడ్డాయి. వీరిలో ఇద్దరు కొవిడ్ సోకిన వ్యక్తులతో సన్నిహితంగా మెలిగినవారుగా గుర్తించారు. మొత్తం కేసుల్లో కడప జిల్లాలో అత్యధికంగా ఎనిమిది నమోదయ్యాయి. గుంటూరులో రెండు, విశాఖపట్నం, కాకినాడ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున వెలుగుచూశాయి. ఇవన్నీ వేర్వేరు మండలాలు, ప్రాంతాల్లో నమోదైనవేనని.. ఒకేచోట కేసులు గుంపుగా బయటపడలేదని వీర పాండియన్ తెలిపారు జూన్ 26 నుంచి జులై 15 వరకు రాష్ట్రంలో 67 మందికి కొవిడ్ పరీక్షలు నిర్వహించగా 11 మందికి పాజిటివ్‌గా తేలింది. కాకినాడ జిల్లాకు చెందిన మరోకరికి తమిళనాడులోని వేలూరు సీఎంసీలో నిర్వహించిన పరీక్షలో వైరస్ నిర్ధారణైంది.కొవిడ్ పాజిటివ్‌గా తేలినవారిలో కడప జిల్లాకు చెందిన ముగ్గురు, కాకినాడ జిల్లాకు చెందిన ఒకరు మృతి చెందారు. వీరందరికీ ముందునుంచే తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్నాయని వైద్య ఆరోగ్యశాఖ పేర్కొంది. వైరస్ జన్యు స్వరూపాన్ని గుర్తించేందుకు ఐదు నమ నాలను జులై 9న పుణెలోని జాతీయ వైరాలజీ సంస్థకు జన్యుక్రమ విశ్లేషణ కోసం పంపించారు. ప్రస్తుతం ముగ్గురు స్వీయ గృహ నిర్బంధంలో ఉన్నారు. ఇద్దరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరో ముగ్గురు కోలుకుని డిశ్చార్జి అయ్యారు. ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ముందు జాగ్రత్తలు పాటించాలని, వైద్యులు, ఆసుపత్రులు సిబ్బందిని అప్రమత్తం చేశామని వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వీర పాండియన్ తెలిపారు. కడప ,8గుంటూరు ,2విశాఖపట్నం ,1కాకినాడ , 1మొత్తం కేసులు: 12మరణాలు: 4స్వీయ గృహ నిర్బంధం: 3ఆసుపత్రుల్లో చికిత్స: 2కోలుకున్నవారు: 3 అత్యధికంగా కేరళ రాష్ట్రంలో కేసులు నమోదు దేశవ్యాప్తంగా జూలై 1 నుంచి ఇప్పటివరకు 339 కోవిడ్ కేసులు రికార్డ్ అయ్యాయి. కేరళ రాష్ట్రంలో 115, కర్ణాటక రాష్ట్రంలో 64, మహారాష్ట్ర లో 43, తమిళనాడులో 39, అండమాన్ లో 18, ఢిల్లీలో 18, రాజస్థాన్లో 12, ఇతర రా ష్ట్రాల్లో మరికొన్ని కేసులు నమోదు అయ్యాయి.

# నేడు బిఆర్ఎస్ యువ సంగ్రామ సభ

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు రాష్ట్ర యువతకు అనేక హావి లు ఇచ్చారని బీఆరఎస్ యువజన విభాగం నేతలు చెబుతున్నారు. ఆ సమయంలో సరూర్‌నగర్ స్టేడియం నుంచే వారు య త్ డిక్లరేషన్ ప్రకటించారని వెల్లడిస్తున్నారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో వాగ్దానాలను యువతకు ఇచ్చారని అంటున్నారు. నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు వారిని మోసం చేస్తోందని ఆరోపిస్తున్నారు. యువతకు ఇచ్చిన హావి లను కాంగ్రెస్ ఇప్పటివరకు అమలు చేయలేదని బీఆరఎస్ యువజన విభాగం నేతలు పేర్కొంటున్నారు. ఈ మేరకు బీఆరఎస్ యువ సంగ్రామ సభ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని గులాబీ నేతలు నిర్ణయించారు. అయితే, ఈ సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో తెలంగాణ హైకోర్టును బీఆరఎస్ నేతలు ఆశ్రయించగా.. తాజాగా వారి సభకు న్యాయస్థానం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు శనివారం నిర్వహించే సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు, విద్యార్థులు, యువత పెద్దఎత్తున తరలిరావాలని గులాబీ నేతలు పిలుపునిచ్చారు. కాగా, ఈ సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

# హైడ్రోజన్ రైలుతో నూతన శకం ఆరంభం

**న్యూఢిల్లీ,జులై17(నినాదం):**

భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి చేరింది. భారత రైల్వే చరిత్రలో నూతన శకం ఆరంభమైందనే చెప్పాలి. రైల్వే రంగంలో పర్యావరణహిత విధానాలను ప్రవేశపెట్టే దిశగా కీలక ముందడుగు పడింది. దేశంలోనే తొలిసారిగా హైడ్రోజన్‌తో నడిచే రైలు శుక్రవారం పట్టాలెక్కింది. హైడ్రోజన్‌తో నడిచే తొలి రైలును ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. హరియాణాలోని జింద్‌`సోనిపట్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో ఈ రైలు ప్రయాణించనుంది. ఉత్తర రైల్వేలో ప్రయోగాత్మక ప్రాజెక్టుగా దీనిని ప్రవేశపెట్టారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ సాంకేతికతను రైల్వేలో వినియోగిస్తున్నారు. హైడ్రోజన్ ద్వారా విద్యుదుత్పత్తి చేసి రైలును నడిపే ఈ సాంకేతికతను డీజిల్ □ైన్స్‌కు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్‌లో హైడ్రోజన్ నిల్వ, ఇంధనం నింపే ప్రత్యేక సదుపాయాలనూ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో భారత్ చేరడం గర్వకారణం. స్వచ్ఛమైన, సుస్థిర సాంకేతికతను రైల్వే రంగంలో విస్తరించేందుకు ఇది కీలక అడుగుగా నిలుస్తుంది' అని పేర్కొన్నారు. హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో ఇప్పుడు భారత్ కూడా చేరింది. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే.. రానున్న కాలంలో మరిన్ని మార్గాల్లో ఈ సేవల్ని విస్తరించే అవకాశాలున్నాయి. ఇది రైల్వే రంగంలో కాలుష్య నియంత్రణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, స్వచ్ఛ ఇంధన వినియోగానికి కొత్త దిశను చూపనుంది. జర్మనీ, జపాన్, చైనా, అమెరికా వంటి దేశాలు హైడ్రోజన్ ఆధారిత రైలు సాంకేతికతను ఇప్పటికే అభివృద్ధి చేస్తున్నాయి. కాగా.. ప్రపంచంలోనే తొలి హైడ్రోజన్ ప్యాసింజర్ రైలును జర్మనీ ప్రవేశపెట్టింది. 2002లో అల్‌స్టోమ్ కొరాడియా ఐలింట్ రైలు ఎలాంటి ఇంధనం లేకుండా 1,175 కి.వి□. ప్రయాణించి రికార్డు సృష్టించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో 2024లో తొలి హైడ్రోజన్ రైలు సేవలు ప్రారంభమయ్యాయి. అయితే.. 2027 నాటికి జపాన్.. తొలి హైడ్రోజన్ హైబ్రిడ్ రైలును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. దేశంలో ప్రారంభం అయిన ఈ హైడ్రోజన్ రైలు తొలుత ఉత్తర రైల్వే పరిధిలోని జింద్‌`సోనిపత్ సెక్షన్‌లో నడుస్తుంది. 89 కిలోవి టర్లు ప్రయాణిస్తుంది. మధ్యలో 12 స్టేషన్లలో ఆగుతుంది. 10 కోచ్‌లతో ఈ రైలును అందుబాటులోకి తెచ్చారు. ఇందులో 2600 మంది ప్రయాణించొచ్చు. త్వరలోనే కల్కా`శిమ్లా వంటి సాంస్కృతిక వారసత్వ రైల్వే లైన్‌లోనూ హైడ్రోజన్ పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం మన దేశంలో అందుబాటులో ఉన్న విద్యుత్ రైళ్లు.. పైన ఉండే కరెంటు తీగల నుంచి విద్యుత్‌ను తీసుకుంటాయి. ఇక, సంప్రదాయ డీజిల్ రైలు ఇంజిన్లు ఇంధనాన్ని మండించి యాంత్రిక శక్తిని ఉత్పత్తి చేస్తాయి. హైడ్రోజన్ రైలు సొంతంగా కరెంట్‌ను ఉత్పత్తి చేసుకుంటుంది. దీని కోసం రైల్లో



'ప్రోటాన్ ఎక్స్ఛేంజ్ మెంబ్రేన్ ఫ్యూయెల్ సెల' అనే చిన్నపాటి పవర్‌ప్లాంట్ ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా హైడ్రోజన్ రైళ్లు ఇంకా ఆరంభ దశలోనే ఉన్నాయి. తొలిసారిగా జర్మనీ దీన్ని ప్రవేశపెట్టింది. ఫ్రాన్స్, ఇటలీ, చైనా, జపాన్ వంటి దేశాలు ప్రయోగాత్మకంగా నడపడమో లేక పరిమితంగా వినియోగంలోకి తీసుకురావడమో చేస్తున్నాయి. 1,200 కిలోవాట్ల సామర్థ్యం ఉండే ఫ్యూయెల్ సెల్‌లో హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రసాయన చర్య జరుగుతుంది. తద్వారా విద్యుత్ ఉత్పత్తవుతుంది. హైడ్రోజన్‌ను ట్యాంకుల రూపంలో రైలు మోసుకెళుతుంది. ఆక్సిజన్‌ను పరిసరాల్లోని గాలి నుంచి సేకరిస్తుంది. ఇలా ఉత్పత్తయిన విద్యుత్.. రైలులోని ట్రాక్షన్ మోటార్లకు శక్తిని అందిస్తుంది. అవి చక్రాలను నడుపుతాయి. దీని ప్రొపల్షన్ వ్యవస్థ సామర్థ్యం 3,200 హెచ్‌పీ. దీంతో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వినియోగంలో ఉన్న శక్తిమంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా ఇది నిలిచింది. ఇది గంటకు 75 కిలోవి □టర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఇది శుద్ధ ఇంధన పరిజ్ఞానం. ఈ ప్రక్రియలో నీటి ఆవిరి, వేడి మాత్రమే ఉప ఉత్పత్తులుగా వెలువడతాయి. ఇందులో దహన చర్య జరగదు. అందువల్ల హానికారక పొగ, కర్బనఉద్గారాలు వెలువడవు. ధ్వని కూడా తక్కువే. రైల్లోని నాన్‌స్టాప్ వెంటిలేషన్ వ్యవస్థ.. గాలి ఎప్పటికప్పుడు బయటకు వెళ్లేలా చూస్తుంది. అందువల్ల ఏదైనా లీకేజీ తలెత్తినా అది గాల్లోకి వెళ్లి, పలుచబడిపోతుంది. ప్రమాదాన్ని గుర్తిస్తే.. ఆటోమేటిక్ షటఆఫ్ వ్యవస్థ తనంతట తాను హైడ్రోజన్ సరఫరాను నిలిపివేస్తుంది. ఈ రైల్లో బహుళ అంచెల భద్రతా వ్యవస్థలు ఉన్నాయి. అవి హైడ్రోజన్ లీకేజీలు, వేడి, మంటలు, పొగ వంటి ముప్పులపై ఎప్పటికప్పుడు కన్నేసి ఉంచుతాయి. ఏదైనా సమస్య ఉత్పన్నమైతే సెకన్లలోనే అప్రమత్తం చేస్తాయి. భద్రతకు ప్రాధాన్యమిస్తూ లోకోపైలట్ క్యాబిన్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేశారు. లోకో పైలట్ ఎదుట ఉండే ఒక స్క్రీన్.. అన్ని అంశాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది.

## ఆమనగల్‌లో 'క్యాచ్ ద రైన్' పోటీలు

### నీటి సంరక్షణకు పిలుపు



**ఆమనగల్లు, జూలై 17(నినాదం):** కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'క్యాచ్ ద రైన్' కార్యక్రమం కింద ఆమనగల్ మున్సిపల్ కార్యాలయం పరిధిలో నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక పోటీలను నిర్వహిస్తోంది. మున్సిపల్ కమిషనర్ రఘువేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, పాఠశాల విద్యార్థులకు (డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు, పౌరులకు షార్ట్ వీడియోల పోటీలు ఉంటాయి. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా వీడియోలను సమర్పించవచ్చు. జూలై 20లోపు ఎంట్రీలను ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలి. విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తారు. నీటి సంరక్షణ భవితరాలకు గొప్ప కానుక అని కమిషనర్ పిలుపునిచ్చారు.

## సర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన స్థానిక నాయకులు



**అల్వాల్, జూలై 17 (నినాదం):** మచ్చ బొల్లారం గోపాల్ నగర్ దగ్గర సర్ సర్వే సహాయక కేంద్రంలో బిఎల్ఓ లతో కలిసి సర్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న స్థానిక నాయకులు.. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లు స్వరూప, పద్మ, విజయలక్ష్మి, సతీష్, నాయకులు బొబ్బిలి సురేందర్‌రెడ్డి, ఉద్ధరెడ్డి, డిండ్ల స్వామి, శాస్త్రి, శ్రీశైలం యాదవ్, కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా కోటీశ్వర్ గౌడ్



**రాజేంద్రనగర్, జూలై 17 (నినాదం):** శంషాబాద్ మండల సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా పాలమాకుల గ్రామ సర్పంచ్ కట్టూరి కోటేశ్వర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సర్పంచుల ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియను ముగించారు. మండలంలోని సర్పంచులందరూ ఏకాభిప్రాయంతో కోటేశ్వర్ గౌడ్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కోటేశ్వర్ గౌడ్‌కు మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కట్టూరి కోటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో శంషాబాద్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని సర్పంచులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి, సర్పంచుల సమస్యల పరిష్కారానికి నా వంతుగా నిరంతరం కృషి చేస్తాను. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో శంషాబాద్ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం అని అన్నారు.

## మహేందర్ యాదవ్‌కు సన్మానం

### పార్టీ బలోపేతానికి కృషి చేయండి

### ఏనుగు సుదర్శన్ రెడ్డి



**జవహర్ నగర్, జూలై 17 (నినాదం):** మేడ్చల్ రూరల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేందర్ యాదవ్‌కు మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఓబీసీ వర్గాల సంక్షేమం పార్టీ విస్తరణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా ఓబీసీ వర్గాల రాజకీయ సామాజిక సాధికారతకు బీజేపీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహేందర్ యాదవ్ నాయకత్వంలో మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా మరింత చురుకుగా పనిచేస్తూ గ్రామస్థాయి వరకు బలోపేతం చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని, ఓబీసీ వర్గాల సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ పటిష్టత కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కమల్, లోకేష్ గుప్తా, పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ గుప్తా, లిఖితాయాదవ్, యాదగిరి, ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీవీఆర్ మోడల్ హైస్కూల్లో ఘనంగా

# క్రమశిక్షణ మండలి ఏర్పాటు

### విద్యార్థి దశ నుండి నాయకత్వపు లక్షణాలు అలవర్చుకోవాలి

### ఎస్ఐ శ్యాంబాబు

**కుత్బుల్లాపూర్, జూలై 17(నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టీవీఆర్ మోడల్ హైస్కూల్లో టీవీఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం క్రమశిక్షణ మండలిని (ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ) ఏర్పాటు చేశారు. క్రమశిక్షణమండలిలో ముఖ్యంగా ధర్మాన్ని నువ్వు రక్షిస్తే నిన్ను ధర్మం రక్షిస్తుంది అను నినాదంతో నిలువెత్తు నిదర్శనంగా ధర్మ గ్రూప్, శాంతి గ్రూప్, ప్రేమ గ్రూప్, సత్యా గ్రూప్, అను 4 నాలుగు విభాగాలకు హౌస్ కెప్టెన్, హౌస్ లీడర్ లను నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా "శ్యాం బాబు ఎస్ ఐ హాజరై గెలుపొందిన విద్యార్థులకు సాషెస్, బ్యాడ్జీలను అందజేశారు. పాఠశాలకు చెందిన 7 వ, 8 వ, 9 వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులచే క్రమశిక్షణ మండలి సభ్యులను ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకోబడ్డారని టీవీఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి. వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఎన్నుకోబడిన క్రమశిక్షణామండలిలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్స్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్స్, సి సి ఏ బాయ్, సి సి ఏ గర్ల్స్, స్పోర్ట్స్ కెప్టెన్ బాయ్, స్పోర్ట్స్ కెప్టెన్ గర్ల్, డిస్పిప్లిన్ కెప్టెన్స్, స్కూల్ కల్చరల్ కెప్టెన్స్ లుగా గెలిచిన వారిని స్కూల్ క్యాబినెట్ గా పరిగణించి క్రమశిక్షణ మండలి సభ్యులచే ముఖ్యఅతిథి హాజరైన ఎస్ఐ శ్యాంబాబు టీవీఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణారెడ్డిలు ప్రమాణస్వీకారం చేయించి మార్చ్ ఫాస్ట్ ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్ ఐ శ్యాంబాబు మాట్లాడుతూ ఉన్నతమైన విద్యను అవలంబిస్తూ జ్ఞానవంతులుగా, క్రమశిక్షణ గల విద్యార్థిని విద్యార్థులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థి దశ నుండి నాయకత్వపు లక్షణాలను అలవర్చుకొని, స్నేహపూరితమైన మనస్తత్వాన్ని, పెద్దల పట్ల, గురువుల పట్ల, సమాజం పట్ల గౌరవ మర్యాదలతో ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ గల నాయకులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని ఎస్ఐ శ్యామ్ బాబు క్రమశిక్షణ మండలి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం జయరాజ్, విద్యార్థిని విద్యార్థులు, హౌస్ వైజ్ టీచర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్కూల్ క్యాబినెట్ విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులను టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి అభినందించారు.






# విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం

### దోస్త్-2026 స్పెషల్ ఫేజ్ అడ్మిషన్ షెడ్యూల్ విడుదల

**దుబ్బాక, జూలై 17(నినాదం):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, దుబ్బాకలో నూతనంగా ప్రవేశం పొందిన ప్రథమ సెమిస్టర్ విద్యార్థుల కోసం శుక్రవారం కళాశాల సెమినార్ హాలులో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. భవాని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. భవాని మాట్లాడుతూ, విద్యార్థులు డిగ్రీ విద్యను కేవలం పరీక్షలకే పరిమితం చేయకుండా విజ్ఞానం, నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, ఉపాధి అవకాశాల సాధనకు ఉపయోగించుకోవాలని సూచించారు. కళాశాలలో అందుబాటులో ఉన్న గ్రంథాలయం, ప్రయోగశాలలు, డిజిటల్ వనరులు, కెరీర్ గైడెన్స్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, వివిధ క్లబ్‌లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శ్యాంసుందర్ మాట్లాడుతూ, కళాశాల నిబంధనలను పాటిస్తూ క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను చేరుకోగలడని పేర్కొన్నారు. తరగతులకు క్రమం తప్పకుండా హాజరవుతూ అధ్యాపకుల మార్గదర్శకత్వాన్ని అనుసరించాలని సూచించారు. అనంతరం అధ్యాపకులు వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, రఘునందన్ రెడ్డి, ఆంజనేయులు, డాక్టర్ వెంకటేష్, రాజశేఖర్, ఎల్లయ్య తమ తమ విభాగాలను విద్యార్థులకు పరిచయం చేశారు. సిలబస్, అకడమిక్ క్యాలెండర్, అంతర్గత పరీక్షలు, సెమిస్టర్ విధానం, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ, నైపుణ్యాభివృద్ధి కోర్సులు, కెరీర్ అవకాశాలు, పోటీ పరీక్షల సన్నద్ధత, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అలాగే హాజరు ప్రాముఖ్యత, పరీక్షా విధానం, యాంటీ ర్యాగింగ్ నిబంధనలు, మహిళా భద్రత, మెంటర్-మెంటీ విధానం, ఎన్ఎస్ఎస్, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపాధి ఉన్నత విద్య అవకాశాలపై విద్యార్థులకు వివరించారు. అధ్యాపకేతర సిబ్బంది రాజు, సాయి కృష్ణ, ఇమ్రాన్ అడ్మిషన్లు, స్కాలర్‌షిప్‌లు, కళాశాల పరిపాలనా విధానాలు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సేవలపై సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ప్రథమ సెమిస్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్తగా చేరిన విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో విజయాలు సాధించాలని కళాశాల అధ్యాపక బృందం ఆకాంక్షించింది.



**దోస్త్-2026 స్పెషల్ ఫేజ్ షెడ్యూల్ విడుదల**

తెలంగాణ ఉన్నత విద్యామండలి టీజీ సిహెచ్ ఈ కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ సిసి ఈడిఓఎస్‌టి-2026-27 స్పెషల్ ఫేజ్ అడ్మిషన్ షెడ్యూల్ విడుదలైంది. స్పెషల్ ఫేజ్ రిజిస్ట్రేషన్ జూలై 20 నుంచి 26 వరకు, వెబ్ ఆప్షన్లు జూలై 20 నుంచి 27 వరకు అందుబాటులో ఉంటాయి. స్పెషల్ కేటగిరీ సర్టిఫికెట్ల ధృవీకరణ జూలై 27న, సీట్ల కేటాయింపు ఫలితాలు జూలై 30న విడుదల కానున్నాయి. సీట్లు పొందిన విద్యార్థులు జూలై 30 నుంచి ఆగస్టు 1 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలి. అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 1 వరకు, కేఎస్ఆర్ స్కూల్ క్యాంపస్‌లోని నూతన భవనానికి మారిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, దుబ్బాక అడ్మిషన్ కార్యాలయంలో అవసరమైన ధ్రువపత్రాలతో హాజరై అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. భవాని తెలిపారు. డిగ్రీలో ప్రవేశం పొందాలనుకునే అర్హులైన విద్యార్థులు ఈ స్పెషల్ ఫేజ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ స్వీకరణ వేగవంతం చేయండి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచన



**మేడ్చల్ కలెక్టరేట్, జూలై 17 (నినాదం):** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ వేగవంతం చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి బిఎల్ఓ లకు సూచించారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని అల్వాల్ మండలంలోని 9వ నంబరు పోలింగ్ స్టేషన్ దగ్గర నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మను చౌదరి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ వో లు ఎన్యుమరేషన్ ఫారాలను ఇవ్వడంలోనూ అదే విధంగా పూరించిన ఫారాలను తీసుకోవడంలోనూ పూర్తి బాధ్యతగా వ్యవహరించాలన్నారు ఫారాలు పూరించడంలో ఓటర్ల సందేహాలను నివృత్తి పరుస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు. సర్ ప్రక్రియను వేగవంతం చేస్తూనే తీసుకున్న ఫారాలను వెంటవెంటనే డిజిటలైజ్ చేయించాలని బిఎల్ఓ లను ఆదేశించారు. తీసుకున్న ఫారాల డిజిటలైజ్ ఏవిధంగా చేస్తున్నారని ప్రత్యక్షంగా పరిశీలించారు. అందుబాటులో లేని ఓటర్ల వివరాలను సూపర్వైజర్లకు అందించాలని బిఎల్ఓ లను ఆదేశించారు. రోజువారీ టార్గెట్ ను ఏ విధంగా పూర్తి చేయాలో అవసరమైన సలహాలు సూచనలు కలెక్టర్ బిఎల్ఓలకు ఇచ్చారు.

## అల్వాల్ క్రైమ్ టీమ్‌కు సిపి రివార్డులు



**అల్వాల్, జూలై 17 (నినాదం):** హనీ ట్రాప్. నకిలీ పోలీసుల కిడ్నాప్ కేసులో అంతరాష్ట్ర దోపిడి ముఠా సభ్యులను ప్రత్యేక ఆపరేషన్ ద్వారా అరెస్టు చేసిన కేసు చేదించిన అల్వాల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ పోలీసులు బృందాన్ని మల్కాజ్గిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ బి. సుమతి అభినందించి రివార్డులు అందజేశారు. కేసు దర్యాప్తులో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కె. వీరబాబు, ఎస్సై కే చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ ఎం జీవన్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ రమాకాంత్, గౌస్ పాషా, కీలక పాత్ర పోషించడంతో కేసు చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ బృందాన్ని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఎస్ఐఆర్ ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మల్కాజిగిరి, జులై 17(నినాదం):** చర్లపల్లి డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాండాల శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ ప్రచార రథాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి అర్హుడైన ఓటరు తన పేరును ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పకుండా పరిశీలించుకోవాలని సూచించారు. పేరు నమోదు, మార్పులు, చిరునామా సవరణలు, తొలగింపులు వంటి అవసరమైన సేవలను గడువులోగా పూర్తి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తమ ఓటు హక్కును పరిరక్షించుకునేలా అవగాహన కల్పించడమే ఈ ప్రచార రథం ముఖ్య ఉద్దేశమని, ప్రతి కుటుంబాన్ని చేరుకుని ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై వివరాలు తెలియజేస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకు ఈ ప్రచార రథం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వారాహి నవరాత్రోత్సవాలు

### మాజీ కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్

**జవహర్ నగర్, జులై 17 (నినాదం):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని వారాహి నవరాత్రి వేడుకలు రెండవ రోజైన శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉత్సవాల తొలి రోజున అమ్మవారు శ్రీ వారాహి దేవి అలంకరణతో భక్తులకు దివ్యంగా దర్శనం ఇవ్వగా రెండవ రోజైన శుక్రవారం వారాహి మాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉత్సవాలు అంగరంగ వైభవంగా అమ్మవారు శ్రీ వారాహి దేవి అలంకరణలో భక్తులకు దివ్యదర్శనమిస్తున్నారని ఆ అమ్మవారి దయవల్ల జవహర్ నగర్ ప్రజలే కాక జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్టు తెలిపారు. అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ శ్రీ పోచమ్మ తల్లేనని, ఈరోజు నుండి అమ్మవారు వారాహి దేవి అలంకరణలో దర్శనమిస్తున్నారని కావున భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు పసుపు కుంకుమలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ నగర్ పరిసర ప్రాంతాలు పండుగ శోభతో దేదీప్య మానవయ్యాయి.



## అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించిన మహిళలు



**అల్వాల్, జూలై 17( నినాదం):** అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని సర్వేశుని గుట్ట శ్రీ సర్వేశ్వరాలయంలో శుక్రవారం అల్వాల్ ఆర్యవైశ్య మహిళా మహారాణుల ఆధ్వర్యంలో అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెలబ్రిటీ ఎస్ఎస్ కపుల్స్ సంధ్య శ్రీకాంత్ హాజరయ్యారు. ప్రతి నెలా ఒక అమ్మవారి ఆలయాన్ని ఎంపిక చేసి ఒడి బియ్యం సమర్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తడక మంజుల వెంకటేష్, పెద్దిరమా, తడుపునూరి మంజుల, పెద్దిగారి మాధవి, రేవతి, శైలజ, సరిత, రజిని, లావణ్య, బచ్చు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కొలను హనుమంత రెడ్డి






**కుత్బుల్లాపూర్, జూలై 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పూర్వ సుభాష్ నగర్ డివిజన్ లోని నూతన సాయిబాబానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం డివిజన్ అధ్యక్షులు హరి కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సాయిబాబా నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, 290 డివిజన్ అధ్యక్షులు నాగిరెడ్డి, మేడ్చల్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాజాల రమ్య, ఏ బ్లాక్ ఉపాధ్యక్షురాలు నాగశిరోమణి, కార్యదర్శి జాజాల అర్చన, వనిత, డివిజన్ అధ్యక్షురాలు ధర్మిశెట్టి తులసి, ప్రధాన కార్యదర్శి ప్రసన్న, 292 యూత్ అధ్యక్షుడు శ్యామ్, సీనియర్ నాయకులు రంగ రావు, కరణ్, హరి, రాజుచారి, మహిళా నాయకులు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్, కేబుల్ లైన్ల ప్రారంభం



**రాజేంద్రనగర్, జూలై 17 (నినాదం):** నార్సింగి గ్రామంలోని మార్కెట్ కమిటీ సమీపంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి నూతనంగా ఏర్పాటు చేసిన 315KV ట్రాన్స్‌ఫార్మర్, కొత్త కేబుల్ లైన్లను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్ మాట్లాడుతూ స్థానిక ప్రజల విద్యుత్ కష్టాలను తీర్చేందుకు కాంగ్రెస్ పార్టీ గండిపేట మండల అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ ప్రత్యేక కృషి వలన నూతన ట్రాన్స్‌ఫార్మర్ సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో లో-వోల్టేజ్ సమస్యను అధిగమించేందుకు భారీ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ ఎంతగానో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , ఏఈ మణికంఠ,లైన్మెన్ మహమ్మద్ అబ్దుల్ ముదాసీర్, మాజీ ఎంపీటీసీ సంధ్యారాం, స్థానిక నాయకులు జల్లి సాయిరాం ముదిరాజ్, ఎం. మల్లేష్ యాదవ్ గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యకు ఆర్థిక తోడ్పాటు

### విద్యార్థినికి రాము చేయూత

**ఆమనగల్లు, జూలై 17 (నినాదం):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధికి చెందిన నాగోజు శివాని, సురేందర్ చారి దంపతుల కుమార్తె హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మాస్టర్ ఇన్ పబ్లిక్ హెల్త్ కోర్సులో సీటు సాధించారు. కార్పెంటర్‌గా పనిచేస్తున్న సురేందర్ చారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, కౌన్సిలర్, సంఘ సేవకులు పాపిశెట్టి రాము శివాని ఉన్నత విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, ప్రతిభ కలిగిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకూడదని, వారికి చేయూత అందించడం సమాజ బాధ్యత అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, శిరమోని రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు రాముకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆర్యవైశ్య సంఘం అల్వాల్ నూతన అధ్యక్షుడిగా అమర శ్రీనివాస్ గుప్తా



**అల్వాల్, జూలై 17 (నినాదం):** అల్వాల్ పట్టణంలోని శ్రీ సాయి సూర్య ఎన్‌క్లేవ్ ఫేజ్--2లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం అల్వాల్ (అవస) నూతన అధ్యక్షుడిగా అమర శ్రీనివాస్ గుప్తాకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు, సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధికి సంఘ సభ్యులు అందరి సహకారంతో, ఐక్యతతో పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యులు ఆర్ అరుణ్ కుమార్, బోనగిరి గోవర్ధన్, తడక వెంకటేష్, అశ్వత్ నారాయణ, పబ్బ చంద్రశేఖర్, తాటిపల్లి రమేష్, వాసవి మాత దేవాలయ కమిటీ అధ్యక్షుడు సిరిపురం ఆనందబాబు, దేచు గంగాధర్, గోలి వేణు గోపాల్, తోట శివ, మందమూల వీరేశం, శివరాత్రి శ్రీనివాస్, గుమ్మడవెల్లి శ్రీనివాస్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్‌గా విష్ణువర్ధన్ రెడ్డి



**రాజేంద్రనగర్, జులై 17 (నినాదం):** నార్సింగి పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జీ. విష్ణువర్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి బదిలీ కావడంతో, ఆయన స్థానంలో శుక్రవారం విష్ణువర్ధన్ రెడ్డి బాధ్యతలను చేపట్టారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా ఐటీ కారిడార్‌కు సమీపంలో ఉన్న నార్సింగి పరిధిలో ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు, మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. "నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు రాత్రి పూట పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేస్తాం. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ప్రజలు ప్రజాప్రతినిధులు నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించింది లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీస్ స్టేషన్ సిబ్బంది, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ - కేవైసి పూర్తి చేసుకోవాలి

### జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ



**సిద్దిపేట బ్యూరో, జూలై 17 (నినాదం):** రేషన్ కార్డుదారులందరూ ఈ-కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ శుక్రవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. కమిషనర్, పౌర సరఫరాల శాఖ, తెలంగాణ వారి ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు నిరంతరాయంగా ఆహార ధాన్యాల పంపిణీ కొనసాగించేందుకు రేషన్ కార్డుదారులందరూ ఈ-కేవైసీ ప్రక్రియను ఈ నెల 31 లోపు తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 10,47,075 మంది లబ్ధిదారులు ఉండగా, ఇప్పటివరకు 8,48,446 మంది లబ్ధిదారులు ఈ-కేవైసీ పూర్తి చేసుకున్నారన్నారు. దీంతో జిల్లాలో 81.03 శాతం ఈ-కేవైసీ పూర్తి అయిందన్నారు. కొన్ని రేషన్ కార్డులలో కుటుంబ సభ్యులలో ఒకరు లేదా ఇద్దరు మాత్రమే ఈ-కేవైసీ పూర్తి చేసి, మిగిలిన సభ్యులు ఈ-కేవైసీ చేయించుకోనట్లు గుర్తించడమైనదనీ పేర్కొన్నారు. ఈ-కేవైసీ పూర్తి చేయని కుటుంబ సభ్యుల వివరాలను క్షేత్రస్థాయి యంత్రాంగానికి అందజేయడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులు, చౌక ధరల దుకాణ డీలర్లు మరియు క్షేత్రస్థాయి సిబ్బంది ఆయా కుటుంబాలను సంప్రదించి ఈ-కేవైసీ పూర్తి చేయించేందుకు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ-కేవైసీ పూర్తి చేయని రేషన్ కార్డుదారులందరూ తమ సమీప చౌక ధరల దుకాణాన్ని సంప్రదించి వెంటనే ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని ఆమె జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నీట్‌లో అల్ఫోర్స్ ఘన విజయం

19 మంది విద్యార్థులకు 500కిపైగా మార్కులు..

సుమారు 100 మందికి వైద్య కళాశాలల్లో సీట్లపై ఆశలు

పటిష్టశిక్షణ, క్రమశిక్షణే విజయ రహస్యం: అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా వి. నరేందర్ రెడ్డి







**కరీంనగర్, జూలై 17(నినాదం):** జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్--2026) ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థలు మరోసారి విశిష్ట ప్రతిభ కనబరిచాయి. క్రమబద్ధమైన శిక్షణ, విద్యార్థుల పట్టుదల, అధ్యాపక బృందం నిరంతర పర్యవేక్షణతో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు అల్ఫోర్స్ చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ పరీక్షలో డి. రిత్విక్ 647 మార్కులతో సంస్థలో అత్యధిక మార్కులు సాధించగా, సిద్ధాంత్ చతుర్వేది (564), సయ్యద్ మలాజుద్దీన్ (557), వసుల శ్రుత్విక (551), గులామ్ మహమ్మద్ హుస్సేన్ (548), బత్తుల అభిజ్ఞ (541), లింగంపల్లి అనంత్ సాయి (540), నార్ల శ్రీహిత (538), శ్రేయాంశ్ ద్వివేది (537), కొండ్ల అక్షిత (522), బొమ్మవరపు రుత్విక్ (515), జక్కుల శ్రీవైత్రి (512), టి. హర్షిత (509), సిద్దం సాత్విక (508), ఎ. సత్య బ్రాహ్మిణి (507), బి. అక్షర (505), నిద (502), గుంజేటి రిషిత (501), జహ్రా మాజీద్ (501) ప్రతిభ కనబరిచారు. వైద్యుల 30 ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ద్వారా అందించిన లక్ష్యోద్దేశ్య బోధన ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. 19 మంది విద్యార్థులు 500కిపైగా మార్కులు సాధించగా, సుమారు 100 మంది వివిధ ప్రతిష్ఠాత్మక వైద్య కళాశాలల్లో ప్రవేశాలు పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. తక్కువ మంది విద్యార్థులతోనే అధిక సంఖ్యలో ఉత్తమ ఫలితాలు సాధించడం అల్ఫోర్స్ ప్రత్యేకత అని నరేందర్ రెడ్డి అన్నారు. వైద్య, భారతీయ సాంకేతిక విద్యాసంస్థలు (ఐఐటీలు), జాతీయ సాంకేతిక విద్యాసంస్థలు (ఎన్ఐటీలు) లక్ష్యంగా విద్యార్థులను తీర్చిదిద్దే దిశగా సంస్థ కృషి కొనసాగుతుందని తెలిపారు. విజేత విద్యార్థులను అభినందించిన ఆయన, ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమపై విశ్వాసం ఉంచి పిల్లలను అల్ఫోర్స్‌లో చేర్పిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నేరాల నియంత్రణ లో సిసి కెమెరాల పాత్ర కీలకం

హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి విలాసాగర్‌లో నిఘా నేత్రాలను ప్రారంభించిన పోలీసులు



**జమ్మికుంట, జులై 17 (నినాదం) :** ఒక నిఘా నేత్రం వందమంది పోలీస్ లతో సమానమని నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. శుక్రవారం జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలు జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వచ్చేసిన పోలీస్ అధికారులకు గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ ఉప సర్పంచ్ భాస్కర్ గౌడ్ వారిని సాధారణంగా ఆహ్వానించి సన్మానం చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కంట్రోల్ రూమ్ ను ఏసిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలు తగ్గుతాయని నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారుతుందని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు కనబడితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఏదైనా ఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను త్వరగా గుర్తించ వచ్చునని ఆమె తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ మాట్లాడుతూ, గ్రామస్తుల సహకారంతో పోలీసు అధికారుల సూచన మేరకు సుమారు లక్ష రూపాయల విలువ గల ఎనిమిది సీసీ కెమెరాలు గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గ్రామస్తులు అందించిన సహకారం మరువలేనిదని తెలిపారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామం ఆదర్శంగా నిలవాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు దొహద పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ విష్ణు తో పాటు జమ్మికుంట ఎస్సైలు పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

### పాలకవర్గాన్ని అభినందించిన ఏసిపి



విలాసాగర్ గ్రామంలో నిఘా నేత్రాలను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ ఉపసర్పంచ్ భాస్కర్ గౌడ్ లను ఎసిపి అభినందించారు. ప్రతి గ్రామంలో ఇలా నిఘా నేత్రాలను ఏర్పాటు చేయడం వల్ల నేరాలు తగ్గుముఖం పడతాయని ఏదైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే నిందితులను త్వరగా గుర్తించవచ్చునని ఆమె పేర్కొన్నారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించి సత్కరించారు.

# మండపాలపై ఆంక్షలు సరికావు

పోలీసుల తీరుతో శాంతిభద్రతలపై

ప్రజల్లో ఆందోళన : మాజీ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్, జూలై 17 (నినాదం):** కరీంనగర్ నగరంలో గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి వినాయక మండపాల ఏర్పాటుపై పోలీసుల ఆంక్షలు విధించడం సరికాదని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ విమర్శించారు. సప్తగిరి కాలనీలో మండపాల ఏర్పాటుకు అనుమతులు నిరాకరించడంతో కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు శుక్రవారం ఆయన అక్కడ పర్యటించారు. గంగుల మాట్లాడుతూ, గత 38 ఏళ్లుగా ఈ ప్రాంతంలో గణపతి, దుర్గావర్తి ఉత్సవాలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ఇప్పుడు మండపాలకు అనుమతులు నిరాకరించడం సమంజసం కాదన్నారు. ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ఇతర మండపాలకు అనుమతులు నిరాకరించడం తగదని ఆరోపించారు. బొమ్మకల్ హనుమాన్ విగ్రహం చోరీ ఘటనను ప్రస్తావిస్తూ, దొంగలను పట్టుకోవాల్సిన పోలీసులు విగ్రహాన్ని గుర్తించి ప్రతిష్ఠించిన తనపై, బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేయడం విచారకరమన్నారు. దేవాలయ విగ్రహాలను కాపాడుకోవాల్సిన పరిస్థితి రావడం పోలీసు వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. తన శిబిర కార్యాలయంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా, వారిపట్ల పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించారని ఆరోపించారు. కరీంనగర్‌లో శాంతిభద్రతలను పరిరక్షించే బాధ్యత పోలీసు కమిషనర్‌పై ఉందని గుర్తుచేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని కరీంనగర్ పోలీసు వ్యవస్థను గాడిలో పెట్టాలని, ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించాలని గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి, హుస్నాబాద్ 4లైన్ల రహదారి పనులు వేగవంతం చేయాలి

ప్రజలకు ఇబ్బందులు లేకుండా భూసర్వే పూర్తి చేసి, అవసరమైతే గ్రామసభలతో నిర్ణయాలు తీసుకోవాలలి: కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, జూలై 17(నినాదం):** కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు ప్రతిపాదిత నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి, చిగురుమామిడి మండల కేంద్రం, ముల్కనూర్ గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్ రహదారికి సంబంధించిన భూసర్వే, మార్గ నిర్ధారణ పనులను పరిశీలించారు. తొలి దశలో కొత్తపల్లి నుంచి సుందరగిరి వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణం వల్ల నివాస గృహాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలను ముందుగానే పరిశీలించి, అవసరమైతే ప్రత్యామ్నాయ బైపాస్ మార్గాలను ప్రతిపాదించాలని అధికారులకు సూచించారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు అవసరమైతే గ్రామసభలు నిర్వహించి, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని చెప్పారు. భూసర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేసి నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లాలని, అభివృద్ధి పనులతో పాటు ప్రజల జీవన విధానానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల, తిమ్మాపూర్, చిగురుమామిడి తహసీల్దార్లు శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, రహదారులు--భవనాల శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కిరణ్, సహాయ ఇంజనీర్ సురేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో కేంద్రీకృత వంటశాల పనులు పరిశీలన

విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం..
పాలు అందించే ఏర్పాట్లు వేగవంతం చేయాలని సూచన,జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, జూలై 17(నినాదం):** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం, పాలు అందించే లక్ష్యంతో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తున్న కేంద్రీకృత వంటశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు, మార్కెట్ అధికారులతో మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం కేటాయించిన స్థలంలోనే కేంద్రీకృత వంటశాల షెడ్ నిర్మాణ పనులు చేపట్టాలని ఫౌండేషన్ ఆపరేషన్స్ విభాగం డీజీఎం రాముకు సూచించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, మార్కెట్ కార్యదర్శి సయ్యద్ హమీద్, మార్కెట్ కమిటీ సభ్యులు పంజాల శ్రీనివాస్ గౌడ్, సంపత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ బ్యాంక్‌తో ఆరోగ్యానికి మేలు.. ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా ముందడుగు

పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంకుల పంపిణీకి ఏడాది పూర్తి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మహిళల కృతజ్ఞతలు



**హుస్నాబాద్, జూలై 17(నినాదం):** ప్లాస్టిక్ వినియో గాన్ని తగ్గించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే లక్ష్యంతో పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలకు పంపిణీ చేసిన స్టీల్ బ్యాంకుల కార్యక్రమం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో మహిళలు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ప్లాస్టిక్ వినియోగం నిత్యజీవితంలో భాగమైపోయిందని, శుభకార్యాలు, సమావేశాలు, విందులు వంటి సందర్భాల్లో ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు అధికంగా ఉపయో గించడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు ఆరోగ్య సమస్యలకు కూడా దారితీస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి పరిస్థితు లను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన తండ్రి జ్ఞాపకార్థం పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి స్టీల్ బ్యాంకులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని అప్పటి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కోహెడలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి మాట్లాడుతూ, ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణానికి స్టీల్ బ్యాంక్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ప్రతి కుటుంబం ఇంట్లో జరిగే వివాహాలు, శుభకార్యాలు, ఇతర వేడుకల్లో ప్లాస్టిక్‌కు బదులుగా స్టీల్ పాత్రలను వినియోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. వైస్ చైర్మన్ చిత్తారి పద్మ మాట్లాడుతూ, గతంలో విస్తరాకుల్లో భోజనం చేసే ఆనవాయితీ ఉండేదని, ప్రస్తుతం ప్లాస్టిక్ పాత్రల వినియోగం విపరీతంగా పెరిగిందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించాలనే దూరదృష్టితో మంత్రి పొన్నం ప్రభాకర్ స్టీల్ బ్యాంక్ కార్యక్రమాన్ని ప్రారంభిం చడం అభినందనీయమని పేర్కొన్నారు. స్టీల్ బ్యాంక్ ద్వారా గ్రామాల్లో జరిగే వివాహాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలకు అవసరమైన స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, బౌళ్లు తదితర పాత్రలు అందుబాటులో ఉండటంతో ప్లాస్టిక్ వినియోగం గణనీయంగా తగ్గుతోందని తెలి పారు. స్టీల్ పాత్రలను పదేపదే వినియోగించుకోవచ్చని, దీంతో వ్యర్థాలు తగ్గి గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు కూడా ఈ కార్యక్రమం దోహదపడుతోందన్నారు. అనంతరం స్టీల్ బ్యాంక్ ప్రారంభమై ఏడాది పూర్తైన సందర్భంగా స్టీల్ బ్యాంక్‌లోని ప్లేట్లు, గ్లాసులు, బౌళ్లు, ఇతర సామగ్రిని ఆకర్షణీయంగా ఏర్పాటు చేసి మధ్యలో కేక్‌ను ఉంచి ఘనంగా కట్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, ప్రజాప్రతినిధులు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ స్టీల్ బ్యాంక్ కార్యక్రమం మరిన్ని గ్రామాలకు విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మహిళా సంఘాల ఆర్పీలు, మహిళలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గోదాముల నిర్మాణానికి ప్రభుత్వ భూమి కేటాయించాలి

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, డైరెక్టర్లు



**కరీంనగర్, జూలై 17(నినాదం):** రైతులకు మెరుగైన మార్కెట్ సౌకర్యాలు, నిల్వ వసతులు కల్పించేందుకు నూతన గోదాములు, షెడ్ల నిర్మాణం కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీకి ప్రభుత్వ భూమి కేటాయించాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, డైరెక్టర్లు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు.
కాటన్, ధాన్యాలు, పండ్ల మార్కెట్ యార్డుల్లో ప్రస్తుతం ఉన్న స్థలం రైతుల అవసరాలకు సరిపోవడం లేదని వారు వివరించారు. సమీకృత మార్కెట్ ఏర్పాటుకు రెండు ఎకరాల భూమిని, కేంద్రీకృత వంటశాల ఏర్పాటు కోసం రెండు బహిరంగ షెడ్లను కేటాయించడంతో మార్కెట్ యార్డులో స్థలాభావం ఏర్పడిందని తెలిపారు. ధాన్యం, పత్తి, మామిడి తదితర వ్యవసాయ ఉత్పత్తులను తీసుకువచ్చే రైతులకు గోదాములు, షెడ్లు అత్యవసరమని పేర్కొంటూ, మార్కెట్ కమిటీ పరిధిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై జూలై 12న జరిగిన మార్కెట్ కమిటీ సాధారణ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ భూమి కేటాయింపు అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ తెలిపారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా కలెక్టర్ సానుకూలంగా స్పందించినందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బోనాల శ్రీనివాస్, ఖాజా, రుద్ర రాము, మీసాల శంకర్, తపట్ల రాజు, జగ్గని కనకయ్య,రావణవేణి సంపత్, కాసవేణి భూమయ్య, మాలోతు మాలతి,శివనాధుని వెంకటేశ్వర్లు,పల్లా శివకుమార్ పాల్గొన్నారు.

# సర్‌పై క్షేత్రస్థాయిలో పరిశీలించండి

కో-ఆర్డినేటర్ల ముఖ్య సమావేశంలో ప్రణవ్



**జమ్మికుంట, జులై 17 (నినాదం):** హుజురాబాద్ పట్టణ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సర్ కో ఆర్డినేటర్ల ముఖ్య సమావేశంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ బూత్ లో ఓట్ల సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని,ప్రతీ ఓటరు ముఖ్యం కాబట్టి బూత్ లెవెల్ ఏజెంట్లతో నిరంతరం మాట్లాడాలని కోరారు.క్రింది స్థాయిలో జరిగే సరళిని రాష్ట్ర పీసీసీ పరిశీలిస్తున్నారని,ఎన్నికల కమిషన్ పొడిగించిన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కో ఆర్డినేటర్లను కోరారు.క్షేత్రస్థా యిలో సమస్యలు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి నియోజవర్గ స్థాయి ఇంచార్జ్ లకు,బిఎల్ఓ,సంబంధిత అధికారులకి సమాచారం అందించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం,కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గస్థాయిలో మొదటి స్థాయిలో ఉండేలా ప్రతి కార్యకర్త,బిఎల్ఏ,కో ఆర్డినేటర్లు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు,సర్ నియోజవర్గ కో ఆర్డినేటర్ సదయ్య,అన్ని మండలాల,పట్టణ అధ్యక్షులు,వివిధ గ్రామాల సర్పంచులు,కో ఆర్డినేటర్లు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# త్రిశక్తి మాత అమ్మవారి ఆలయంలో వారాహి మాత నవరాత్రోత్సవాలు

**కోరుట్ల, (నినాదం):** కొలిచే భక్తులకు కొంగు బంగారంగా నిలిచే జగిత్యాల జిల్లాలోని కోరుట్ల పట్టణం త్రిశక్తి మాత ఆలయంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో వారాహి నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వారాహి నవరాత్రులు ఆషాడ మాసంలో 9 రోజులపాటు జరుపుకునే ముఖ్యమైన పండుగ పర్వదిన వేడుకల్లో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల అపార విశ్వాసం. ఈ నవరాత్రులు జూలై 15 నుండి మొదలై జూలై 24 వరకు వారాహి నవరాత్రులు నిర్వహిస్తామని, జూలై 25న శనివారం వారాహి మాత నిమజ్జనోత్సవం కన్నుల పండుగగా జరుగు తుంది. గురువారం రాత్రి రెండవ రోజు సందర్భం గా వారాహి మాత ఉత్సవ మూర్తికి పంచామృతా లతో అబిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా



రావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, వారాహి మాతను దర్శించుకొని ప్రత్యేక పూజ నిర్వహించారు. వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్టశక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. ఆషాడ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని పలువురి విశ్వాసం. త్రిశక్తి మాత దేవాలయంలో గత ఏడాది వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని ఈ ఏడాది నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి



వారాహి పూజలు జరుగుతున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత దేవాలయంలో ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారాహి త్రిశక్తి మాత అమ్మవారిని దర్శించుకుం టున్నారు. దసరా నవరాత్రులకు, వారాహి నవరా త్రులకు తేడా ఉంటుందని, వారాహి నవరాత్రు లను గుప్త నవరాత్రులు అంటారని, ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని, వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం, దీపం, నైవేద్యం, అభిషేకం, హోమం ఉంటాయని సూర్యాస్త సమయంలో పూజా కార్యక్రమాలు జరుపుకుంటారని పేర్కొన్నారు.

# నీట్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

575 మార్కులతో విశ్వజీత్ రెడ్డి అగ్రస్థానం

ఉత్తర తెలంగాణలో మరోసారి విజయపతాకం

శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ఎం. రమేష్ రెడ్డి





**కరీంనగర్, జులై 17(నినాదం):** నీట్ 2026 ఫలితాల్లో కరీంనగర్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన నీట్--యూజీ పరీక్షలో పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. 720 మార్కులకు గాను బి. విశ్వజీత్ రెడ్డి 575 మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. జి. అర్చన 492, షేక్ హుస్సేన్ 468, ఎం. సాయి సాత్విక్ 450, ఈ. అఖిల్ 448, ఎన్. భార్గవి 439, ఎన్. స్ఫూర్తి శ్రీ, మహేశ్వరి తలో 436, ఎం. సాత్విక, సీహెచ్. శ్రీషా తలో 425, పీ. శిరీష 424, ఎన్. హారిక 410 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ఎం. రమేష్ రెడ్డి మాట్లాడుతూ, వివిధ కేటగిరీల్లో మరెందరో విద్యార్థులు వైద్య సీట్లు సాధించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల సమర్థ మార్గనిర్దేశం, సంస్థ అమలు చేస్తున్న పటిష్ట ప్రణాళికల ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.
ప్రతి ఏడాది ఇంటర్మీడియట్, ఎంసెట్, ఐఐటీ--జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ ఉత్తర తెలంగాణలో సంస్థకు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్నారని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఏజీఎం శ్రీనివాస్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న పింగిలి రమేష్

**జమ్మికుంట, జులై 17 (నినాదం) :** ఇల్లంతకుంట మండలం బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాతృమూర్తి సింగిరెడ్డి రాధమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులు అర్పించిన కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్. మండలంలోని భోగంపాడు గ్రామానికి చెందిన సింగిరెడ్డి రాధమ్మ మృతిచెందగా శుక్రవారం ఆమె ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రమేష్ రాధమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తోడేటి శ్రీను రామంచ సంపత్ కవిడే కుమార్ రఘుపతి రేణిగుంట్ల కుమార్ యూత్



నాయకులు జెకె జోడు కుమారస్వామి రాపర్తి అఖిల్ గౌడ్ కొత్త శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలే..

రాష్ట్ర యువ మోర్చ ఉపాధ్యక్షులు నరేడ్ల ప్రవీణ్ రెడ్డి



**జమ్మికుంట, జూలై 17 (నినాదం):** బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో సువర్ణ ఫంక్షన్ హాల్ లో జమ్మికుంట పట్టణ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యువ మోర్చ ఉపాధ్యక్షులు నరేడ్ల ప్రవీణ్ రెడ్డి గారు హాజరై, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలోనే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందని, మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన నే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తుందని ఎద్దేవా చేశారు, రానున్న రోజుల్లో బిజెపి జెండా తెలంగాణ రాష్ట్రంలో ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు, ఈకార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్, కైలాసకోటి గణేష్, రాజేష్ ఠాకుర్ సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

# నియోజకవర్గంలో ఎంపీ ఈటల రాజేందర్ సుడిగాలి పర్యటన

పలు కుటుంబాలను పరామర్శించిన బిజెపి నేత

**జమ్మికుంట, జులై 17 (నినాదం) :** మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు మాజీ మంత్రి బిజెపి నాయకులు ఈటెల రాజేందర్ శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గం లో సుడిగాలి పర్యటన చేశారు. నియోజకవర్గంలో ఇటీవల మృతి పలు కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటాలకు పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఇల్లంత కుంట మండలం భోగంపాడు గ్రామానికి చెందిన మాజీ బిజెపి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాతృమూర్తి సింగిరెడ్డి రాధమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించారు. హుజురాబాద్ నమస్తే తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ కొండల్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను



పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వీణవంక మండలంలోని పలు గ్రామాలలో ఈటల విస్తృత పర్యటన చేసి బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్



రావు జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం కంకణాల సురేందర్ రెడ్డి మాడ గౌతమ్ రెడ్డి సింగిరెడ్డి తిరుపతిరెడ్డి కొమ్ము అశోక్ శీలం శ్రీనివాస్ నసిరుద్దీన్ జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ గుర్రం పరశురామ్ గౌడ్ పసునూటి శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రి ఉత్సవాలపై బీఆర్ఎస్ రాజకీయాలు మానుకోవాలి

డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు




**కరీంనగర్, జులై 17(నినాదం):** కరీంనగర్‌లో శాంతియుతంగా, వైభవంగా జరిగే గణేష్‌నవరాత్రి ఉత్సవాలను బీఆర్ఎస్ పార్టీ, స్థానిక ఎమ్మెల్యే రాజకీయ వేదికగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆరోపించారు. మిత్ర యూత్ ఆధ్వర్యంలో కోడూరి అఖిల్ గౌడ్, ఆయన మిత్రబృందం గత 30 ఏళ్లుగా గణేష్ ఉత్సవాలను నిరాటంకంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించడం, నవరాత్రులంతా భక్తుల పూజలతో పాటు నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించడం వారి ప్రత్యేకత అని పేర్కొన్నారు. 1999 నుంచి ఈ మండపంలో ఉత్సవాలు జరుగుతున్నాయని ఫొటో ఆధారాలు ఉన్నాయని, గతంలో స్థానిక ఎమ్మెల్యే కూడా ఇక్కడికి వచ్చి పూజలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. యువత బీజేపీకి, అఖిల్ గౌడ్‌కు మద్దతు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకే ఇలాంటి వివాదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. 30 ఏళ్లుగా కొనసాగుతున్న ప్రధాన మండపానికి కేవలం 10-15 అడుగుల దూరంలో మరో మండపం ఏర్పాటు చేయడం కవ్వింపు చర్యేనని అన్నారు. దీనివల్ల అన్నదానం, భక్తుల రాకపోకలు, వాహనాల నిలిపివేతకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. కొత్త మండపాల ఏర్పాటులో తగిన దూరం పాటించేలా లేదా ప్రత్యామ్నాయ స్థలాలు సూచించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో బీజేపీ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందన్నారు. పండుగలను రాజకీయాలకు దూరంగా ఉంచి, యువతలో విభేదాలు సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని రాజకీయ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కే. ఏపీపీ చంద్ర, పొన్నం లక్ష్మి-మొండయ్య గౌడ్, బండ రమణారెడ్డి, తోట అనిల్ కుమార్, నాయకులు బండారి గాయత్రి, గడప నాగరాజు, శివకుమార్, మిత్ర యూత్ అధ్యక్షుడు కోడూరి అఖిల్ గౌడ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలతో ప్రజల్లో విశ్వాసం పెంచాలి

### కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



**హనుమకొండ, జూలై 17, (నినాదం):** ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోచమ్మకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు రెవెన్యూ కాలనీ, పోచమ్మకుంట అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజువారీగా వచ్చే రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవలు, రోగుల నమోదు ప్రక్రియ, ప్రాథమిక పరీక్షలు, కంప్యూటరైజ్డ్ రికార్డులను వైద్యాధికారి డా. ఎస్. దీప్తిని అడిగి తెలుసుకున్నారు. రోగుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం క్షయ (టీబీ) వ్యాధిగ్రస్తుల వివరాలు, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందుల పంపిణీ, నిల్వల పర్యవేక్షణ, వాటి డిజిటల్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. టీబీ రోగులకు నిరంతర వైద్య సేవలు అందించి, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను పరిశీలించి, అవసరమైన అన్ని ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కాలనీలోని టీబీ బాధితుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, రెవెన్యూ కాలనీ, పోచమ్మకుంట అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పోషకాహారం అందించాలని, కేంద్రాల్లో పరిశుభ్రత, హాజరు, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. మదన్ మోహన్ రావు, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కమలాపూర్, జూలై 17 (నినాదం):** రాష్ట్రీయ బాల స్వస్థ్ కార్యక్రమంలో భాగంగా మహాత్మ జ్యోతిబా పూలే బాలుర పాఠశాల లో శుక్రవారం వైద్య శిబిరాన్ని డాక్టర్ బి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా దృష్ట్యా విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి చుట్టూ, పాఠశాల ఆవరణలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' నిర్వహించి, విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. బయట నుండి రాగానే లేదా ఆహారం తీసుకునే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. ఎల్లప్పుడూ వేడి చేసి చల్లార్చిన లేదా తాజాగా వండిన ఆహారాన్నే తీసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగడం సురక్షితమని ఒకవేళ జ్వరం, దగ్గు, అలసట లేదా ఒళ్ళు నొప్పి వంటి లక్షణాలు రెండు రోజులకు మించి కొనసాగితే, నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. అనంతరం పాఠశాలలోని భోజనశాలను వంట సరుకుల నిల్వలను పరిశీలించారు. పాఠశాల డైనింగ్ హాల్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి కవిత ఫార్మసీ ఆఫీసర్ దినేష్ బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ డా తాడూరి రవీందర్, హెల్త్ సూపర్వైజర్ జె దీప, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పోలీస్ నిఘా వ్యవస్థ మరింత పటిష్టం

### ఎస్పీ శరత్ చంద్ర పవార్




**నల్లగొండ ప్రతినిధి, జూలై 17 (నినాదం):** ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో రాత్రి వేళల్లో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల ప్రత్యేక పరిరక్షణ, ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూరాత్రి వేళల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో నైట్ బీట్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నేరాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలు, చీకటి వీధులు, నిర్మానుష్య ప్రాంతాలు, కాలనీలు, ప్రధాన కూడళ్లు, జాతీయ మరియు రాష్ట్ర రహదారులపై నిరంతరం అప్రమత్తంగా గస్తీ నిర్వహించాలని తెలిపారు. విధినిర్వహణలో పోలీసు సిబ్బంది భద్రత కూడా అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు రాత్రి సమయంలో వాహనదారులకు పోలీసులు స్పష్టంగా కనిపించేలా రిఫ్లెక్టివ్ జాకెట్లు ఉపయోగపడతాయని, దీంతో రోడ్డు ప్రమాదాల అవకాశాలు తగ్గడంతో పాటు విధుల నిర్వహణ మరింత సురక్షితంగా ఉంటుందని తెలిపారు. ఎల్ఈడీ బ్యాటన్స్ (ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీలు, అత్యవసర పరిస్థితుల్లో హెచ్చరిక సంకేతాలు ఇవ్వడంలో ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఫైబర్ లాఠీలు శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అవసరమైన సందర్భాల్లో ఆత్మరక్షణకు, చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐ లు సంతోష్, శ్రీను మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశరాజపల్లిలో ఉచిత వైద్య శిబిరం




**కమలాపూర్, జులై 17 (నినాదం) :** మండలంలోని దేశరాజపల్లి గ్రామంలో హనుమకొండ లోని అజర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం డా సాయి పావని,ఎ వినిల్,విష్ణుదాసు, వీరెందర్రావు, దివ్య, స్నేహ, చందు, గ్రామ సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమారస్వామి, వార్డు సభ్యులు దాసరి రాము,పలువురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రీ-సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం






### ఆర్డీవో రమణా రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, జూలై 17 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూముల రీ సర్వే ద్వారా వివాదాలలో ఉన్న భూములకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మిర్యాలగూడ ఆర్డీవో కె రమణారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్లు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని భూముల రీ-సర్వే కార్యక్రమం పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు ఎంపికచేసిన పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెం గ్రామం, దామరచర్ల మండలం నర్సాపురం గ్రామం, మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామం. వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామం, మాడ్గులపల్లి మండలం గంద్రవాణిగూడెం గ్రామాలను ఎంపిక చేసి అవగాహన కల్పిస్తూ నిర్వహించిన గ్రామ సభలలో వారు మాట్లాడుతూ భూముల రీ-సర్వే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, విధానం, ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. దశాబ్దాల కాలంగా వివాదంలో ఉన్న భూ సమస్యలకు విముక్తి కలుగుతుందన్నారు. భూముల సరిహద్దులు స్పష్టంగా నిర్ణయించబడటంతో పాటు భూ రికార్డులు ఆధునికీ కరించబడతాయని భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.రైతులు, భూ యజమానులు రీ-సర్వే ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలని, అధికారులు వారి గ్రామాలకు వచ్చినప్పుడు అవసరమైన పత్రాలు చూపించి ఖచ్చితమైన వివరాలు నమోదు చేయించుకోవాలని కోరారు. ప్రజల భూ హక్కులను పరిరక్షించడం, భవిష్యత్ తరాలకు వివాదరహిత భూ రికార్డులు అందించడం తెలంగాణ ప్రభుత్వ పేర్కొన్నారు. రీ-సర్వే నిర్వహణ విధానం, సాంకేతిక ప్రక్రియ, ప్రజలు పాటించాల్సిన సూచనలపై గ్రామస్తులకు వివరించి, ఎలాంటి సందేహాలు ఉన్నా రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ లు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మద్దులపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**మహాదేవపూర్ జులై 17, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్తులకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ ఏల్పుల సరిత మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత శుభ్రత , ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎం విజయ, ఆశా వర్కర్ స్వరూప, అంగన్వాడి టీచర్ శ్రీకళ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలి





### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి

**వనపర్తి ప్రతినిధి, జులై 17 (నినాదం) :** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షాధార సాగు పై ఆధారపడే రైతులకు నష్టాలు కలగకుండా పంటల మార్పిడి పై రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలో ఎల్‌నినో ప్రభావం కనిపించే అవకాశం ఉన్నందున వర్షాధారం పై ఆధారపడే రైతులు అధికంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడవచ్చని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు గ్రామాల వారీగా రైతులతో సమావేశాలు నిర్వహించి పంటల మార్పిడి పై అవగాహన కల్పించాలని సూచించారు.రైతులు కేవలం వరి సాగుకే పరిమితం కాకుండా వారి భూభాగం, నేల స్వభావం, నీటి లభ్యతను బట్టి ఉద్యాన పంటలు, కూరగాయలు, ఉల్లిపాయ, మినుములు, కందులు, వేరుశెనగ తదితర ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాలకు అనుకూలమైన పంటల పై రైతులకు సాంకేతిక సూచనలు అందించి, లాభదాయకమైన పంటల సాగు వైపు మళ్లించేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు. ఉద్యాన శాఖ అధికారులు ఆయిల్ పామ్ సాగు విస్తరణ పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి అధికారి ఆయిల్ పామ్ ప్రోత్సాహానికి లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని తప్పనిసరిగా సాధించాలని ఆదేశించారు.

ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలికంగా మంచి ఆదాయం లభించే అవకాశాలను వివరించి రైతులను ఆ దిశగా ప్రోత్సహించాలని సూచించారు. రాబోయే 15 రోజుల పాటు వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సెలవులు లేకుండా పూర్తిస్థాయిలో గ్రామాల్లో పర్యటిస్తూ రైతులను చైతన్యపరిచి ఉద్యాన పంటల విస్తరణకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించి వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, ఉద్యాన శాఖ అధికారి విజయభాస్కర్, ప్రియునిక్ సంస్థ సిపిఓ సింగారెడ్డి, ఏవోలు, ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదాలకు రీ-సర్వేతో పరిష్కారం

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**వేములపల్లి, జులై 17 (నినాదం):** మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూముల రీ-సర్వేపై రైతులకు, స్థానిక ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు రెవెన్యూ శాఖ పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఈ సదస్సును ఏర్పాటు చేయగా ఆయన పాల్గొని రైతులనుద్దేశించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాలుగా రైతులను వేధిస్తున్న భూ తగాదాలు, సరిహద్దు గొడవలకు ఈ ఆధునిక రీ-సర్వే విధానం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని భరోసా ఇచ్చారు. నూతన సాంకేతికతతో సాగుతున్న ఈ సర్వే ప్రక్రియ ద్వారా ప్రతి ఒక్కరి భూమికి సంబంధించిన సరిహద్దులు పక్కాగా నిర్ధారణ అవుతాయని పేర్కొన్నారు. దీనితో పాటు పాత రికార్డుల స్థానంలో పూర్తిస్థాయి ఆధునికీకరణ జరుగుతుందని, ఫలితంగా భవిష్యత్తులో ఎలాంటి అక్రమాలకు తావుండదని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా రైతులందరూ అధికారులకు సహకరించి తమ భూములకు డిజిటల్ భద్రత కల్పించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే జీఎం, డీఆర్ఎంతో వరంగల్ ఎంపీ కావ్య భేటీ

### కాజీపేట బస్టాండ్ భూకేటాయింపు ప్రక్రియ వేగవంతం చేయాలని వినతి



**హన్మకొండ,జూలై17, (నినాదం):** కాజీపేటలో నూతన బస్టాండ్ నిర్మాణానికి రైల్వే భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) డా. ఆర్. గోపాలకృష్ణన్‌లను స్వయంగా కలిసి ఎంపీ వినతిపత్రం అందజేశారు. కాజీపేట సిగ్నల్ జంక్షన్ పరిధిలో కొత్త బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన రైల్వే భూమిని రాష్ట్ర ప్రభుత్వ భూమితో సమాన విలువ ప్రాతిపదికన మార్పిడి చేయాలని రైల్వే శాఖ 2025 జూన్ 4న ప్రతిపాదించినప్పటికీ, ఏడాదికిపైగా గడిచినా ప్రక్రియ ముందుకు సాగలేదని ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరించారు. భూ మార్పిడి కోసం వరంగల్--హనుమకొండ ప్రాంతంలో అనువైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. భూ మార్పిడి ప్రక్రియను పూర్తి చేసేందుకు రైల్వే, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన నిర్వహించి, అవసరమైన చర్యలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. భూమార్పిడి ప్రక్రియలో జాప్యం కారణంగా కొత్త బస్టాండ్ నిర్మాణం ఆలస్యమవుతోందని ఎంపీ తెలిపారు. సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకొని త్వరితగతిన సంయుక్త స్థల పరిశీలన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త కాజీపేట బస్టాండ్ నిర్మాణం పూర్తయితే వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రై-సిటీ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ పేర్కొన్నారు. రైల్వే స్టేషన్, జాతీయ రహదారులకు సమీపంలో ఆధునిక బస్టాండ్ ఏర్పాటుతో ప్రయాణికుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, బస్సుల రాకపోకలు సులభతరంఅవుతాయని ఆమె తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు, ట్రాఫిక్ రద్దీ తగ్గింపు, ప్రజా రవాణా అనుసంధానం మెరుగుదల వంటి ప్రయోజనాలు కలుగుతాయని ఎంపీ వివరించారు.

## రైతులు తక్కువ నీటితో సాగయ్యే పంటలు వేయాలి

### ఎంఎఓ ఋష్యేంద్రమణి




**మిర్యాలగూడ జూలై 17(నినాదం ):** ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు, భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయని బోర్లలో నీటి మట్టాలు తగ్గుతున్నాయని తక్కువ నీటితో సాగయ్యే పంటలు వేసుకోవాలని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ఎం. ఋష్ యేంద్రమణి అన్నారు. శుక్రవారం స్థానిక రైతు వేదికలో ప్రత్యామ్నాయ పంటల పై అవగాహనాన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చెరువులు పూర్తిస్థాయిలో నిండే పరిస్థితి కనిపించడం లేదన్నారు. చివరి దశలో వర్షాలు వచ్చినా కూడా చెరువులు పూర్తిగా నిండే అవకాశం తక్కువగా ఉందని అందువల్ల రైతులు మొత్తం విస్తీర్ణంలో వరి సాగు చేయకుండా, కొంత భాగంలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించ బడుతోందన్నారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలు జొన్న, పెసలు, మినుములు, కంది,పొద్దుతిరుగుడు, ఆముదం అన్నారు. రాబోయే రోజుల్లో బోర్లు, చెరువుల ద్వారా నీటి లభ్యత మరింత తగ్గే అవకాశం ఉన్నందున, నీటిని ఆదా చేస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నష్టాలను తగ్గించుకోవా లన్నారు. రైతులందరూ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగును కొంత మేర తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మాలవత్ రమేష్, బిటీయం గిరి మండల రైతులు పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధియే ధ్యేయం

### గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తా...

### సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి



**డోర్నకల్ /మరిపెడ, జులై 17(నినాదం):** మరిపెడ మండలం గాలివారి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని టీలావత్ తండాలో సుదీర్ఘకాలంగా తండావాసులు ఎదురు చూస్తున్న సిసి రోడ్డు పనులను ఈరోజు అధికారికంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బల్లెం ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి, ఎల్లబోయిన సోమయ్య,వార్డ్ సభ్యులు, తండావాసులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. పంచాయతీలోని ప్రతి తండా,ప్రతి వీధి అభివృద్ధి చెందాలన్నదే మా లక్ష్యంగా పెట్టుకున్నామని, రోడ్లు,తాగునీరు,వీధి దీపాలు వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఇది కేవలం ఒక రోడ్డు మాత్రమే కాదు,తండా అభివృద్ధికి వేసిన తొలి అడుగు అని ఆమె అన్నారు. రాబోయే రోజుల్లో గాలివారి గూడెం పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం తీసుకొని పని చేస్తామని స్పష్టం చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 5 లక్షలతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యదర్శి, ప్రజలు మరియు వార్డ్ సభ్యులు కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రోడ్డు పనులు ప్రారంభం కావడంతో తండావాసులు హర్షం వ్యక్తం చేశారు. తండా వాసులు సర్పంచ్ మరియు పంచాయతీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

### నీట్‌లో ప్రతిభ కనబరిచిన అమరచింత విద్యార్థులు







**అమరచింత, జూలై 17 (నినాదం):** అమరచింతపట్టినాను చెందిన పలువురు విద్యార్థిని విద్యార్థులు శుక్రవారం విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. పట్టణానికి చెందిన నరసింహ పుష్పలత దంపతులకు చెందిన రంగు సాత్విక 564/720 మార్కులు సాధించింది. ఇదే పట్టణానికి చెందిన కాజా హుస్సేన్ కుమార్తె నూజహత్ 555/720 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. ఐదవ వార్డుకు చెందిన శ్రీనివాస్ కుమారుడు జగన్ 444/720 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. నీట్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులతో పాటు అమరచింత ప్రజా ప్రతినిధులు విద్యాభిమానులు పుర ప్రముఖులు వీరిని అభినందించారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**అమరచింత, జూలై 17, (నినాదం):** ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అమరచింత మునిసిపల్ చైర్పర్సన్ జింక సువర్ణ రవి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని రెండవ వార్డులో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో పారిశుధ్య కార్మికుల చేత డ్రైనేజీలను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ ను చల్లారు. నిల్వ నీటిని ఉంచుకోరాదని వాటిని పారబోయాలని కాలనీవాసులకు సూచించారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నదీమ్, ఏఎన్ఎం లు, మున్సిపల్ సిబ్బంది ఆశ వర్కర్లు పాలక కార్మికులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

### పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి




**అమరచింత, జూలై 17, (నినాదం):** పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని ఆత్మకూరు మునిసిపల్ చైర్ పర్సన్ నాగమణి, వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం తో పాటు ఘన వ్యర్థాల వేరువేరు సేకరణ 3.0 కార్యక్రమం పై ఐదో వార్డులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు తడి వ్యర్థాలు పొడి వ్యర్థాలు గృహప్రమాదకరమైన పదార్థాలను వేరువేరుగా సేకరించి మునిసిపల్ పారిశుద్ధ సిబ్బందికి అందించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించాలని కోరారు. అమృత్ 3.0 జల్ సంవాద్ కార్యక్రమంలో బాగా వర్షపు నీటి సంరక్షణ భూగర్భ జలాల పునరుద్ధరణ నీటి వృధాను అరికట్టడం పై అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి నల్లగొండ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి పౌరుడు పరిశుభ్రతను పాటించి నీటి సంరక్షణకై కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దండు శ్రీనివాసులు సానిటరీ ఇన్స్పెక్టర్ వార్డు ఆఫీసర్ మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్ అంశాలపై అవగాహన పెంచుకోవాలి

### జెవివి రాష్ట్ర సభ్యులు షేక్ జాఫర్



**హుజుర్ నగర్,జూలై 17 (నినాదం ):** స్థానిక తెలంగాణ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ హుజూర్నగర్ నందు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సిహెచ్ రమేష్ అధ్యక్షతన విద్యార్థులకు సైన్స్ ప్రయోగాల పట్ల అభిరుచి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర సభ్యులు షేక్ జాఫర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి షేక్ జాఫర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే సైన్స్ అంశాలపై మరియు చుట్టూ జరుగుతున్న అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, అవి ఎందుకు ఎలా జరుగుతున్నాయి అనేది పరిశీలించాలని, ఒక అంశం పట్ల దృఢ నిశ్చయానికి రావాలంటే ఎన్నోసార్లు పరిశీలించి వాటిని రుజువు పరుచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. సమాజ మార్పుకు అనుగుణంగా సైన్స్ ఎదుగుతున్నదని ఈ సైన్స్ అవగాహన చేసుకోవడం భావి భారత పౌరులుగా మీరు అంది పుచ్చుకోవాలని తెలిపారు. అనంతరం వివిధ చిన్నచిన్న సైన్స్ ప్రయోగాలతో విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బడి బస్సులు... లైసెన్స్ లేని డ్రైవర్లు



**నిబంధనలు బేఖాతరు**

**మందమర్రిలో ప్రైవేట్ స్కూల్స్ ఇష్టారాజ్యం**

**మందమర్రి, జులై 17, (నినాదం):** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం లో ప్రైవేటు బడులు నిర్వహిస్తున్న యజమానులు ఇష్టరాజ్యంగా బడి బస్సులు నడిపిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల రవాణా సౌకర్యం కొరకు ఉపయోగిస్తున్న పాఠశాల బస్సులకు ఫిట్ నెస్ సరిగా లేదని, లైసెన్సు లేని డ్రైవర్లను విధుల్లోకి తీసుకొని, గత కొంతకాలంగా విధులు నిర్వహింప చేస్తున్నారని పట్టణ ప్రజలందరూ బహిరంగంగానే చర్చించు కుంటున్నారు. ఇలా లైసెన్స్ లేని వారిని బస్సు డ్రైవర్లుగా పెట్టుకొని అరకొర జీతం ఇస్తూ.., పసి పిల్లల ప్రాణాలతో చెల గాటమాడుతున్నారంటూ విద్యార్థుల తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరెంట్స్ నుండి మాత్రం బస్ ఫీజు భారీగానే వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు సైతం ఉన్నాయి. ఇప్పటికైనా మంచిర్యాల జిల్లా ఆర్టీవో అధికారులు బడి పిల్లల బస్సుల తనిఖీ చేపట్టాలని, లైసెన్స్ లేని డ్రైవర్లను విధుల్లోకి తీసుకుంటున్న యాజమాన్యాలపై, డ్రైవర్ లో పై చట్టపరమైన చర్యలు తీసుకోనట్లయితే ప్రమాదాలకు అవకాశం ఉన్నది. వెంటనే లైసెన్స్ లేని డ్రైవర్ల , యాజమాన్యాల బాగోతం బయట పెట్టాలని. అదేవిధంగా వీరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు వారి కోరుతున్నారు. ప్రమాదాలు జరిగిన తరువాత అధికారులు జోక్యం చేసుకోవడం కంటే.. ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని పట్టణ మేధావులు, విద్యావేత్తలు పలు రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ కుల సంఘాల నాయకులు, మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులుఅభిప్రాయపడుతున్నారు.

## బొక్కివాగు కుడి కాలువకు కొత్త గేటు.. నీటి విడుదల



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,జూలై 17(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలంలోని ఎల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బొక్కివాగు ప్రాజెక్టు కుడి కాలువకు కొత్తగేటు ఏర్పాటు చేసి, సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు శుక్రవారం నీటిని విడుదల చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కుడి కాలువ గేటు విరిగిపోవడంతో నీరు వృథాగా పోతున్న విషయాన్ని ఎల్లూరు సర్పంచ్ చప్పిడే రవీందర్ ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన ఇరిగేషన్ అధికారులతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టించి నూతన గేటు ఏర్పాటు చేయించారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా గేటు ఎత్తి కాలువలోకి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందులు కలగకుండా అత్యవసరంగా మరమ్మత్తులు పూర్తి చేసిన ఇరిగేషన్ శాఖ అధికారులను అభినందించారు. సాగునీటి వృథాను అరికట్టి రైతులకు సకాలంలో నీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లూరు సర్పంచ్ చప్పిడే రవీందర్, భక్తు రామచందర్, బీజేపీ మండల అధ్యక్షుడు కుకిడే రాజేశ్వర్, చప్పిడే సత్యనారాయణ, చిలివేరు భాస్కర్, ఘనపురం నాగేష్, కడంబ శ్రీనివాస్, బోయిరే నాన్నయ్య, అన్నం గణపతి, పల్లెం పురుషోత్తం, కారు చంద్రయ్య, అనంతరావు, డోకె నారాయణ, బద్ది శంకర్, సామెర రామన్న, దుర్గం శోభన్, శ్రీనివాస్, మడే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు ఆగస్టు 3 వరకు గడువు పొడిగింపు**

**ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారం నింపి బీఎల్‌వోలకు అందజేయాలి**

**ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్**





**పెద్దపల్లి రూరల్,జూలై17 (నినాదం):** రాష్ట్రంలో నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి పంట సాగుకు దూరంగా ఉండి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని,అలాగే భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి బీఎల్‌వోలకు అందజేయాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కొలనూర్ గ్రామపంచాయతీలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం కొలనూర్ గ్రామంలో రైతులతో సమావేశమై పంట మార్పిడిపై అవగాహన కల్పించి పంట పొలాలను సందర్శించారు. అలాగే ఓదెల జడ్పీహెచ్ఎస్ పాఠశాల,మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, అనంతరం నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించిందన్నారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందించి పూర్తిగా నింపించి తిరిగి సేకరించాలని ఆదేశించారు. ఓటర్లు కూడా ఫారాలను త్వరితగతిన పూర్తి చేసి బీఎల్‌వోలకు అందించాలని సూచించారు. వివిధ రాజకీయ పార్టీల బీఎల్ఏలు, వాలంటీర్లు, సామాజిక కార్యకర్తలు ఓటర్లకు ఫారాలు సక్రమంగా నింపడంలో సహకరించాలని కోరారు. రాష్ట్రంలో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుండటంతో ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గాయని, గత ఏడాదితో పోలిస్తే భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి సాగును పూర్తిగా నివారించి చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు,నూనెగింజల పంటలు, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచిందని, వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకొని వారి సూచనల మేరకు సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ఓదెల జడ్పీహెచ్ఎస్ పాఠశాల, మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలలను,పరిశీలించిన సందర్భంగా ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. విద్యా సంవత్సరానికి రూపొందించిన ప్రణాళిక ప్రకారం సిలబస్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని,ప్రతి విద్యార్థికి అన్ని సబ్జెక్టులపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలోని సదుపాయాల గురించి వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు బోధన అందించాలని ఆదేశించారు. ఓదెల మండల కేంద్రంలోని నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని, పరిశీలించి భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయని,మిగిలిన చిన్నచిన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,ఓదెల తహసీల్దార్ వనజ,వ్యవసాయ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేసి ఆదర్శంగా ఐత రాజ్ పల్లి యువకుడి కుటుంబం

**మరణానంతరం ఇద్దరికి వెలుగునిచ్చిన సంపత్**

**సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం**

**కుటుంబాన్ని అభినందించిన సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్**



**సుల్తానాబాద్, జూలై 17 (నినాదం):** సుల్తానాబాద్ మండలం ఐతరాజ్‌పల్లి గ్రామానికి చెందిన న్యాతరి సంపత్ బైక్ ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులు చూపిన మానవత్వం పలువురికి ఆదర్శంగా నిలిచింది. కుటుంబ సభ్యుల సమ్మతితో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో సంపత్ నేత్రాలను దానం చేశారు. నేత్ర దాన ప్రక్రియకు గ్రామ సర్పంచ్ భూమేష్ కుమార్, సంపత్ మామయ్య మాంకాళి అంజయ్య, పెద్ద నాన్న లస్మయ్య, కుటుంబ సభ్యులు, బంధువులు సహకరించారు. అనంతరం సేకరించిన నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు తరలించారు. ఈ సందర్భం గా సర్పంచ్ భూమేష్ కుమార్ మాట్లా డుతూ, మరణానంతరం కూడా మరొకరి జీవితా ల్లో వెలుగు నింపే నేత్ర దానం అత్యున్నత మాన వతా సేవ అని పేర్కొన్నారు. సంపత్ కుటుంబ సభ్యుల నిర్ణయం సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు.

## సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన కాంగ్రెస్ ఇంచార్జి శ్రీ హరి రావు



**లక్ష్మణ్ చందా, జూలై 17 (నినాదం):** లక్ష్మణచాంద మండలం కనకాపూర్, రాచపూర్, లక్ష్మంచాందా, మునిపెల్లి గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు శుక్రవారం పరిశీలించారు. బూత్ స్థాయిలో జరుగుతున్న నమోదు, సవరణ, మార్పులు, చేర్పుల ప్రక్రియను పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. బీఎల్‌ఓలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియను నూటికి నూరు శాతం పూర్తిచేసిన రాచాపూర్ బిఎల్ఓ లను బిఎల్ ఏ లను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే అర్హులైన వారు తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడంతో పాటు, వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే సకాలంలో సవరించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కొండు నరేష్ రెడ్డి, వయసు ఏఎంసీ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, అబ్బడి ప్రతాపరెడ్డి, రాచాపూర్ సర్పంచ్ మహేష్, ఎంబడి రాకేష్, గాజుల రవికుమార్, కొట్ట శేఖర్, గంగాధర్ గౌడ్, నారాయణ, గుర్రం లింగారెడ్డి, చింతకింది శేఖర్ రెడ్డి, నల్ల రాజశేఖర్ రెడ్డి, రాజారెడ్డి, గుర్రాల దేవేందర్ రెడ్డి, పార్పెల్లి నర్సారెడ్డి, సమ్మెట రవి తదితరులు పాల్గొన్నారు.

## నాయకత్వ పటిష్టతకు కృషి చేయాలి

**మాజీ మంత్రి అల్లోల**

**నూతన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల హరీష్ కుమార్‌కు సన్మానం**



**నిర్మల్ ప్రతినిధి, జూలై 17 (నినాదం):** నిర్మల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకుల హరీష్ కుమార్ను రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శుక్రవారం ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పీవీ రమణ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొంతం గణేష్, కోఆప్షన్ మెంబర్ మేడారం అపర్ణ ప్రదీప్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొప్పుల శ్రీధర్, బీసీ సంఘం అధ్యక్షుడు అనుముల భాస్కర్, బీసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు రవి కిరణ్, సంతోష్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం : డీసీపీ భాస్కర్



**మంచిర్యాల, జులై 17(నినాదం):** రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే తమ లక్ష్యం అని మంచిర్యాల డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా,బెల్లంపల్లి చౌరస్తా,లక్ష్మీ థియేటర్ చౌరస్తా తదితర ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు,ట్రాఫిక్ సమస్యల నివారణ, రోడ్డు ప్రమాదాల తగ్గింపునకు చేపట్టాల్సిన చర్యలపై ఏసీపీ ఆర్.ప్రకాశ్, మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హసన్, మేయర్ ధరణి మధు, డిప్యూటీ మేయర్ సల్ల రమ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, కార్పొరేషన్‌గా అభివృద్ధి చెందిన మంచిర్యాల నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, రహదారి క్రమశిక్షణ నగరాభివృద్ధికి అత్యంత కీలకమని అన్నారు. ప్రధాన రహదారుల ద్వారా వివిధ జిల్లాలు, రాష్ట్రాలకు రాకపోకలు సాగుతుండటంతో ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉంటోందని తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ ట్రాఫిక్ ఇంజినీరింగ్ నిపుణులతో అధ్యయనం నిర్వహించిన అనంతరం,స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో తొలి విడతలో నాలుగు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిగ్నల్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేందుకు ఫ్రీ లెఫ్ట్‌లు,బొల్లార్డులు, స్టాప్ లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట్ల ప్యాచ్‌వర్కులు, యూ-టర్న్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మంచిర్యాలలో కొన్ని కూడళ్లు ఐదు,ఆరు రహదారులు కలిసే ప్రాంతాలుగా ఉండటంతో ప్రత్యేక ప్రణాళికతో ట్రాఫిక్ నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మేయర్,డిప్యూటీ మేయర్‌తో పాటు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్ వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మార్పులు, మెరుగుదలలు చేపడతామని తెలిపారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ,"ట్రాఫిక్ నియమాలు మీ భద్రత కోసమే. సిగ్నల్స్‌ను ఉల్లంఘించడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల మీకే కాకుండా ఇతర రహదారి వినియోగదారుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుంది. అందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలి అని విజ్ఞప్తి చేశారు.

## ఉద్యమకారులకు సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలి

**ఉద్యమకారుల ఫోరం నాయకుల డిమాండ్**



**మంథని, జూలై 17 (నినాదం) :** తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం, ఉపాధి, వైద్యం, పెన్షన్‌తో కూడిన సమగ్ర సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మంథని నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయం ఎదురుగా ఉన్న అమరుల జ్యోతి వద్ద కేకే కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమకారులతో సంప్రదింపుల ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల జిల్లాల ఉద్యమకారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేకే కమిటీ సభ్యులు కేకే, ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, అద్దంకి దయాకర్, రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి పాల్గొన్నారు. మంథనికి చెందిన ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమిటీ ముందు హాజరై పలు సూచనలు చేశారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు 25 వేల రూపాయల పెన్షన్, 1000 కోట్ల రూపాయలతో ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు, ఉచిత వైద్యం, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో 20% వాటా కల్పించాలని, ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య వంటి సంక్షేమ పథకాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులకు శాశ్వత సామాజిక భద్రత కల్పించాలని, ఈ ప్రక్రియలో కాలయాపన చేయకుండా సత్వర న్యాయం చేయాలని కమిటీ ముందు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి ఎక్కేటి అనంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేల్పుల గట్టయ్య, ఉద్యమకారులు దేవళ్ళ విజయ్ కుమార్, కంకణాల తిరుపతిరెడ్డి, మట్ట రాజయ్య, పంతకాని రవి, పోరెడ్డి వెంకటరెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గుగులోత్ వెంకన్న నాయక్ ఆధ్వర్యంలో ఎంజేపీ గురుకుల పాఠశాల సందర్శన

**సెక్యూరిటీ గార్డు తొలగింపుపై రాష్ట్ర యూనియన్ నిరసన**




**చెన్నూరు, జూలై 17 (నినాదం) :** చెన్నూర్ పట్టణశిలోని ఎం జె పి గురుకుల పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర సెక్యూరిటీ అండ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ వెంకన్న నాయక్ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం మహాత్మా జ్యోతిబా పూలే ( ఎం జె పి ) వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల/హాస్టల్‌ను సందర్శించింది. సరైన విచారణ చేయకుండా అసలు కారుకులైన ( పి డి )( పి ఈ టి ) డ్యూటీలో తప్పిపోయిన పిల్లలకు సెక్యూరిటీ గార్డ్ తప్పిదామని కారణం లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డును విధుల్లోంచి తొలగించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు పాఠశాలలో ఉన్న నిఘా నేత్రాలు పరిశీలిస్తే పిల్లలు తప్పిపోయిన కారణం ఎవరు అనేది బయటపడే అవకాశం ఉందని ఆయన ఈ సందర్భంగా గుగులోత్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ, యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. అసలైన, అర్హులైన కార్మికులను పక్కకు తప్పించి, అమాయకులైన పేద కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించడం అత్యంత హేయమైన చర్య అని ఆయన తీవ్రంగా ఖండించారు. ముఖ్య డిమాండ్లు:తక్షణ పునరుద్ధరణ: తొలగించిన సెక్యూరిటీ గార్డును వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలి. కారణాల స్పష్టత: ఏ తప్పు చేయని అమాయక కార్మికులపై కక్షసాధింపు చర్యలు ఆపాలి. న్యాయమైన విచారణ: నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన (పిటి) (పిడి) లపై చర్యలు తీసుకోవాలి పిల్లలు హాస్టల్ నుండి బయటకు వెళ్లిన సమయంలో హాస్టల్లో అధికారులు ఎవరు కూడా లేరని ఎలాంటి అభం శుభం తెలియని సెక్యూరిటీ గార్డును విధిలా నుండి తప్పించడం సమంజసం కాదని ఆయన అన్నారు. కార్మికుల పొట్టగొట్టే ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలను సహించేది లేదని, బాధితుడికి న్యాయం జరిగే వరకు యూనియన్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని వెంకన్న నాయక్ హెచ్చరించారు వెంటనే సెక్యూరిటీ గార్డుకు విధుల్లోకి తీసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్మిక నాయకులు, విధుల నుండి తొలగించిన సెక్యూరిటీ గార్డ్ ఇసాక్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం

**ఇట్యాలలో మహిళా సమాఖ్య భవనం, బోర్లకుంటలో గ్రామ సచివాలయ భవనం ప్రారంభం**





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 17 (నినాదం) :** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం ఇట్యాల గ్రామపంచాయతీలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన సరస్వతి మహిళా సమాఖ్య భవనాన్ని, బోర్లకుంట గ్రామంలో రూ. 20 లక్షల అంచనాతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన అభివృద్ధి పనుల ద్వారా గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా గ్రామ స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇట్యాల సర్పంచ్ గజ్జల జయలక్ష్మి, బోర్లకుంట సర్పంచ్ వెన్నంపల్లి స్రవంతి, బీజేపీ మండల అధ్యక్షుడు దామోదర్, ప్రధాన కార్యదర్శి రాపర్తి ధనుంజయ్, సర్పంచులు పోతరాజుల సతీష్, నాయకిని సత్యనారాయణ, నాయకులు ఎల్కరి దామోదర్, దీకొండ సత్తయ్య, సంజీవ్, నాయకిని సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్న పట్టదే

**టిఫిన్ సెంటర్లు ప్రమాదాలకు నిలయాలు**

**రోడ్డుపై వాహనాలు నిలపడంతో ప్రమాదాలు**

**ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన మళ్లీ తెరుచుకున్న హోటళ్ళు**






**మంచిర్యాల, జులై 17 (నినాదం):** జాతీయ రహదారిపై వాహనాలు నిలపరాదని నిబంధనలు ఉన్న కొందరు డ్రైవర్లు పట్టించుకోవడం లేదు. శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న అల్పాహార కేంద్రాలు ఉండడంతో వాహనాలు అడ్డగోలుగా రోడ్డుపైన నిలుపుతున్నారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులతో పాటు, ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. గతంలో ఈ ప్రదేశంలో పలు ప్రమాదాలు జరిగాయి. ఐనప్పటికీ అల్పాహార హోటల్ యజమానులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల పోలీసులు అల్పాహార హోటల్ లను ఇక్కడ ఏర్పాటు చేయరాదని జైపూర్ పోలీసులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కొన్ని రోజులు అల్పాహారం హోటల్ బంద్ చేసిన మళ్లీ ఏర్పాటు చేయడంతో పోలీసుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**ప్రాణం పోయినా పట్టించేది..**

మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన వెంకట సాయి సుశీల్(18)జూన్ 28న పెద్దపల్లిలోని శుభకార్యానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్ళాడు. తిరిగి ఇంటికి వస్తుండగా జీఎం కార్యాలయం సమీపంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ రోడ్డుకు సగభాగంలో నిలిచి ఉండడంతో ప్రమాదం జరిగిందని పలువురు ఆరోపించారు.

**ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన పోలీసులు..**

టిఫిన్ సెంటర్ ల వల్ల నిత్యం లారీలు జాతీయ రహదారిపై నిలిపివేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత జైపూర్ పోలీసులు టిఫిన్ సెంటర్లు పెట్టరాదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో పోలీసుల తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కొద్ది రోజులు గడిచిన తర్వాత గురు వారం మళ్లీ టిఫిన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత కూడా ఇలా ఏర్పాటు చేయడం పోలీసులు సైతం చూసి చూడనట్లు వ్యవ ఓహరించడంతో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్లెక్సీ ఉన్న ప్రదేశంలోని టిఫిన్ సెంటర్లు ఏర్పాటు చేయడం చర్చనీయాం ఓశ మైంది. వీరిపై పోలీసులు అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్టీల్ బ్యాంక్‌తో పర్యావరణ విప్లవం.. ప్లాస్టిక్ రహిత హుస్నాబాద్‌కు బలమైన పునాది

పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంకుల ఏర్పాటు

గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభమైన కార్యక్రమం ప్రజా ఉద్యమంగా మారిన వైనం.

స్టీల్ బ్యాంక్ విప్లవం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నినాదం ప్రత్యేక కథనం





**హుస్నాబాద్, జూలై 17 (నినాదం):** ప్రకృతిని పరిరక్షించడం, భావితరాలకు పరిశుభ్రమైన భూమిని అందించడం, సమాజంలో శాశ్వత మార్పు తీసుకు రావడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అనే ఆలోచనతో ప్రారంభమైన స్టీల్ బ్యాంక్ కార్యక్రమం హుస్నాబాద్ నియోజకవర్గంలో పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలిచింది. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, గ్రామాల అభివృద్ధి అనే మూడు ప్రధాన లక్ష్యాలతో స్వర్గీయ పొన్నం సత్తయ్య సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆయన జ్ఞాపకార్థం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వంత నిధులతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా కోహెడలో ప్రారంభమైన ఈ కార్యక్రమం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుని నేడు ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంది. ప్లాస్టిక్ వినియోగాన్ని కేవలం నిరోధించడం కాకుండా దానికి శాశ్వత ప్రత్యామ్నాయం అందించాలనే లక్ష్యంతో గ్రామ మహిళా సంఘాల ద్వారా స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేశారు. హుస్నాబాద్ మండలంలో 21 గ్రామ సంఘాలు, కోహెడలో 38, అక్కన్నపేటలో 36, చిగురుమామిడిలో 37, సైదాపూర్‌లో 35, భీమదేవరపల్లిలో 45, ఎల్కతుర్తిలో 40, హుస్నాబాద్ మున్సిపాలిటీలో 20 ఏఎల్ఎఫ్‌లు, హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని కన్నారం, ఎర్రబెల్లి గ్రామాల్లో 4 గ్రామ సంఘాలతో కలిపి మొత్తం 276 గ్రామ సంఘాలకు స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా 7,376 స్వయం సహాయక సంఘాలకు చెందిన 80,633 మంది మహిళా సభ్యులు ప్రత్యక్షంగా లబ్ధి పొందుతు న్నారు. మొత్తం 276 స్టీల్ బ్యాంక్ సెట్లను పూర్తిగా ఉచితంగా అందించగా, ప్రతి సెట్‌లో 13 రకాల స్టీల్ పాత్రలను అవసరాన్ని బట్టి 300, 400, 500 పాత్రల సామర్థ్యంతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కోసం పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 2,54,06,318 స్వంత నిధులను వెచ్చించారు. గ్రామాల్లో జరిగే వివాహాలు, శుభకార్యాలు, అన్నదానాలు, గ్రామ సభలు, సామాజిక కార్యక్రమాల్లో ప్లాస్టిక్ పాత్రల స్థానంలో స్టీల్ పాత్రల వినియోగం గణనీయంగా పెరగడంతో ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గి గ్రామాలు మరింత పరిశుభ్రంగా మారుతున్నాయి. స్టీల్ బ్యాంకుల నిర్వహణలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తూ పర్యావరణ పరిరక్షణలో ముందం జలో నిలుస్తున్నాయి. నియోజకవర్గంలోని 319 హోటళ్లకు 33,900 స్టీల్ గ్లాసులను పూర్తిగా ఉచితంగా పంపిణీ చేసి ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ గ్లాసులకు శాశ్వత ప్రత్యామ్నాయం కల్పించారు. స్టీల్ బ్యాంక్ కార్యక్రమం కేవలం స్టీల్ పాత్రల పంపిణీ మాత్రమే కాకుండా గ్రామాల్లో, హోటళ్లలో, ప్రజల జీవనశైలిలో పర్యావరణ అనుకూల మార్పును తీసుకొచ్చిన ఒక సామాజిక ఉద్యమంగా నిలిచింది. మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టిలో అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు నిర్మించడం మాత్రమే కాకుండా సమాజంలో శాశ్వత మార్పు తీసుకువచ్చే కార్యక్రమాలేనని ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైంది. ప్రజాపాలనలో సంక్షేమాన్ని, సేవలో బాధ్యతను, పర్యావరణ పరిరక్షణలో సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చేలా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళు న్నారు. ఏడాది కాలంలో 276 గ్రామ సంఘాల్లో స్టీల్ బ్యాంకుల ఏర్పాటు, 7,376 స్వయం సహాయక సంఘాలకు ప్రయోజనం, 80,633 మంది సభ్యులకు ప్రత్యక్ష లబ్ధి, 276 స్టీల్ బ్యాంక్ సెట్ల పంపిణీ, ప్రతి సెట్‌లో 13 రకాల స్టీల్ పాత్రల అందుబాటు, 319 హోటళ్లకు 33,900 స్టీల్ గ్లాసుల పంపిణీ, రూ. 2.54 కోట్లకు పైగా స్వంత నిధులతో సేవా కార్యక్రమం అమలు, గ్రామాలు హోటళ్లలో ప్లాస్టిక్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించడం, పర్యావరణ పరిరక్షణలో మహిళా సంఘాల భాగస్వామ్యాన్ని పెంచడం వంటి విజయాలను ఈ కార్యక్రమం సాధించింది. ఒక సంవత్సరం కాలంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో పర్యావరణ పరిరక్షణకు కొత్త దిశను చూపిన స్టీల్ బ్యాంక్ కార్యక్రమం గ్రామాల్లోనూ, హోటళ్లలోనూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ ప్రత్యామ్నాయంగా స్టీల్ వినియోగాన్ని ప్రోత్సహిం చడం ద్వారా ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించింది. ప్లాస్టిక్ రహిత గ్రామాల నుంచి ప్లాస్టిక్ రహిత హోటళ్ల వరకు విస్తరించిన ఈ కార్యక్రమం భవిష్యత్తులో ప్లాస్టిక్ రహిత తెలంగాణ లక్ష్యానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

## సర్ గడువు ఆగస్టు 3 వరకు పొడిగింపు

### కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,జూలై 17 (నినాదం):** జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సి పాలిటీలోని 4వ వార్డులో మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి, మందమర్రి మున్సిపాలిటీలోని 19వ వార్డులో మండల తహసిల్దార్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 3వ వం-కు పొడిగించిందని, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణలో బూత్ స్థాయి ఏజెంట్లు అధికారులకు సహకరించాలని తెలిపారు. నింపిన ఫారాలలోని వివరాలను బూత్ స్థాయి అధి కారులు ఎప్పటికప్పుడు బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని, అర్హత గల ఓటర్లు స్వయంగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలి పారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేప ట్టాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు.

## రానున్న గోదావరి నది పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ ప్రతినిధి, జూలై 17 (నినాదం):** రానున్న గోదావరి నది పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, శుక్రవారం ఖానాపూర్ మండలంలో పర్యటించారు. గోదావరి నది పుష్కర ఘాట్లను పరిశీలించారు. పట్టణంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్ తీరును చూశారు. ముందుగా ఖానాపూర్ పట్టణంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ సరళిని చూశారు. తప్పనిసరిగా గడువులోగా ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. మొత్తం ఓటర్ల సంఖ్య, ఇప్పటి వరకు తిరిగి తీసుకున్న ఫారములు, పూర్తిచేసిన ఆన్ లైన్ వివరాలు అధికారులను అడిగారు. బిఎల్ఓ యాప్ ను పరిశీలించారు. ప్రక్రియను మొత్తం పారదర్శకంగా చేయాలని అన్నారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని చెప్పారు. బూత్ లెవెల్ అధికారులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో ఓటర్లకు ఫారములు నింపుటలో సహకారం అందించాలని చెప్పారు. అనంతరం గోదావరి నది పుష్కర ఘాట్లను పరిశీలించారు. గోదావరి నది పుష్కరాల నిర్వహణకు ఇప్పటినుంచే తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు పుష్కరఘాట్లకు చేరుకునే విధంగా తగిన రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు. పుష్కర ఘాట్లను భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు వీలుగా సిద్ధం చేయాలని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రాధా రాథోడ్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ సోయబ్ హుస్సేన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ 2026 ఫలితాల్లో జాతీయ స్థాయిలో అగ్రస్థానంతో శ్రీచైతన్య ప్రభంజనం



**హైదరాబాద్, జూలై 17 (నినాదం) :** నేడు విడుదలైన నీట్ 2026 ఫలితాల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి శ్రీచైతన్య ఇన్ఫినిటీ లెర్న్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1st ర్యాంక్ శ్రీ చైతన్య విద్యార్థిదే కావడం విశేషం. నీట్ 2026 లో తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఆలిండియాలో శ్రీచైతన్య అగ్రస్థానంలో నిలిచింది. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1st ర్యాంక్, 3rd ర్యాంక్, 9th ర్యాంక్ తో పాటు తెలుగు రాష్ట్రాలు సాధించిన టాప్ 10 లో 8 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యయే సాధించి టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో దూసుకెళ్ళింది. ఈ ఫలితాల్లో విద్యార్థులు ఆర్యన్ గుప్తా, ఉపలక్ష్య గోయల్, గౌరవ్ సింగ్, బూర సాయి శరణ్, కె హనీష్ లు టాప్ ర్యాంకులు సాధించగా, వీరిలో బూర సాయి శరణ్, కె హనీష్ లు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు కావడం గమనార్హం. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10లోపు 3 ర్యాం కులు, 20 లోపు 6 ర్యాంకులు, 50 లోపు 12 ర్యాంకులు, 100 లోపు 18 ర్యాంకులు, 1000 లోపు 84 ర్యాంకులు, కేటగిరి ర్యాంకుల్లో 10 లోపు 8 ర్యాంకులు, 100 లోపు 67 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అక డమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ, నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితరసాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్, దేశంలోనే టాప్ ఫ్యాకల్టీ కారణంగానే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. నీట్ 2026లో ఎన్ని సవాళ్లు ఎదురైనా సీటు సాధించే విద్యార్థుల సంఖ్య గతఏడాది కంటే 15 శాతం పెరగడం అనేది తమ కోచింగ్ సామర్థ్యానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల నుండి ఆలిండియా ఓపెన్ క్యాటగిరిలో 100 లోపు అత్యధిక ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇన్ఫినిటీ లెర్న్ టెక్నాలజీ సహాయంతో అందించిన అత్యుత్తమ శిక్షణ వల్ల లాంగ్ టర్మ్ విద్యార్థులు కూడా అత్యధిక సంఖ్యలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని వివరించారు. నీట్ 2027 నుండి మారుతున్న పరీక్షా సరళికి అనుగుణంగా సిబిటి (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) సరికొత్త శిక్షణా విధానంతో పాటు, ఏఐ టెక్నాలజీతో కూడిన వైద్య లాంగ్ టర్మ్ శిక్షణకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని సుష్మ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, విద్యార్థులను డిజిటల్ పరంగా సిద్ధం చేసేందుకు గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజాలు ఏసర్, ఇంటెల్ సంస్థలతో కలిసి శ్రీ చైతన్య అనుబంధ ఇన్ఫినిటీ లెర్న్ చేతులు కలిపిందని చెప్పారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా "నీట్ రెడీ లాప్ టాప్" మరియు సమగ్ర ఈకోసిస్టమ్ను ఈ సంస్థలు సంయు క్తంగా ఇటీవలే బెంగళూరులో ఆవిష్కరించడం జరిగిందని గుర్తుచే శారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలకు మారే తరుణంలో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ వినూత్న లాప్ టాప్ ను రూపొందించామని పేర్కొన్నారు. ఇలాంటి వినూత్న విద్యా విధానాలను అవలంబించడం వల్లే నీట్ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇటీవల విడుదలైన ఐఐటి అడ్వాన్స్ లోనూ శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చాటుకున్నారని ఈ సందర్భంగా గుర్తుచేస్తూ, ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని ఆమె అభినందించారు.

## ఊడ్చేది విద్యార్థులే



**నూతనకల్,జూలై 17 (నినాదం):** కుటుంబానికి దూరంగా ఎక్కడో దూరంగా హాస్టల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులను సొంత బిడ్డలా చూడవలసిన వారితో వెట్టి చాకిరి చేయిస్తూ వారి బాల్యాన్ని హరిస్తున్నారు. అభం శుభం తెలియని చిన్నారులు వారు.. ఆటపాటలతో చదువుకుంటూ కాలం గడిపేవారు ఎలాంటి భారాలు లేకుండా గడిపోయే బాల్యం వారిది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలో బీసీ బాలుర వసతి గృహంలో ఒక ఔట్సోర్సింగ్ వర్కర్ విద్యార్థులతో శుభ్రత పనులు చేస్తున్నాడు. సిబ్బంది ఉన్నప్పటికీ గదులు తదితర ప్రాంగణం విద్యార్థుల చేత శుభ్రం చేస్తున్నట్లు సమాచారం. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టవలసిన సమయంలో వారు ఇలాంటి పనులు చేయడం తగదని పలువురు తల్లిదండ్రులు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టి విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటకం కలగకుండా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

N NADAM CINEMA



## ప్రెగ్నెన్సీతోనే రాకా షూట్‌లో దీపికా పదుకొణె

బాలీవుడ్ కథానాయిక దీపికా పదుకొణె వృత్తిపట్ల తనకున్న నిబద్ధతను చాటుకుంటున్నారు. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా వస్తున్న 'రాకా'లో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ సినిమా కోసం ప్రెగ్నెన్సీతోనే ఆమె కఠినమైన యాక్షన్ సన్నివేశాలు షూట్ చేశారని సమాచారం. గతంలో 'ఎనిమిది గంటల పని' నిబంధన తెరపైకి తీసుకొచ్చిన దీపికా.. 'రాకా' కోసం మాత్రం ఎలాంటి నిబంధనలు లేకుండా పని చేసినట్లు తెలుస్తోంది. ఇక ఆమె రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్న విషయం తెలిసిందే. మెటర్నిటీ బ్రేక్ తీసుకునే ముందే, 'రాకా'లో తన షూటింగ్‌ను పూర్తి చేయా లని నిర్ణయించు కున్నట్లు సమాచారం. అటు షూటింగ్‌లో పాల్గొంటూనే తన మొదటి కూతురు దువాను కూడా చూసుకుం టున్నారు. దీపిక లైఫ్‌ని ఇలా బ్యాలెన్స్ చేస్తుండడంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తు న్నారు. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం 2027లో విడుదల కానుంది. అత్యున్నత విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందిస్తున్నారు. అల్లు అర్జున్‌తో దీపికా పదుకొణె తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకుంటుండటంతో ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.

## ఓ3 ఇడియట్స్‌తో సోనమ్‌కు సంబంధం లేదు




స్టార్ హీరో ఆమిర్ ఖాన్ తాజాగా '3 ఇడియట్స్' సినిమాపై ఎన్నాళ్లుగానో ప్రచారంలో ఉన్న అపోహకు తెరదిం చారు. ఆ సినిమాలో ఆయన పోషిం చిన 'రాంచో' పాత్రను లడఖ్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించారనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. లండన్ ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఆమిర్ ఖాన్, తన కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన 'లగాన్' చిత్రం 25 ఏళ్ల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో ప్రేక్షకులతో ముచ్చటిం చారు. ఈ సందర్భంగా '3 ఇడియట్స్' సినిమాలోని రాంచో పాత్ర, సోనమ్ వాంగ్‌చుక్ మధ్య ఉన్న సంబంధంపై ప్రశ్నలు ఎదుర వగా, ఆమిర్ పూర్తి వివరణ ఇచ్చారు. రాంచో పాత్రను సోనమ్ వాంగ్‌చుక్‌ను దృష్టిలో పెట్టు కుని రాశారనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఆమిర్ స్పష్టం చేశారు. '3 ఇడియట్స్' సినిమా రూపొం దించే సమయంలో మాకు సోనమ్ వాంగ్‌చుక్ గురించి అసలు తెలియదు. ఆ పాత్రకు ఆయన జీవితానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఇటీవల సినిమాలో 'చతుర్ రామలింగం' పాత్ర పోషించిన నటుడు ఓమి వైద్య చేసిన వ్యాఖ్యలను కూడా ఆమిర్ ప్రస్తావించారు. ఓమి చెప్పిన వీడియో నేను కూడా చూశాను. కానీ అది సరైన సమాచారం కాదు. బహుశా అతను అలా భావించి ఉండొచ్చు. కథ రచయితలు రాజ్‌కుమార్ హిరాణీ, అభిజాత్ జోషి, తనకు ఎవరికీ ఆ సమయంలో సోనమ్ వాంగ్‌చుక్ గురించి తెలియదు అని స్పష్టం చేశారు. సినిమా పాత్రకు సంబంధం లేకపోయినా, సమాజం కోసం సోనమ్ వాంగ్‌చుక్ చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని ఆమిర్ కొనియాడారు.




## డిఫరెంట్ కాన్సెప్ట్ కథ.. ఓ.. సుకుమారి

ఈ వారం ప్రేక్షకులకు వినోదం పంచడానికి వచ్చిన చిత్రం 'ఓ..! సుకుమారి'. కథాబలమున్న సినిమాలతో ప్రయాణం చేసే తిరువీర్ కథానాయకుడు కాగా.. ప్రముఖ కథానాయిక ఐశ్వర్య రాజేశ్ ఆయనతో జోడీ కట్టడం, ప్రచార చిత్రాలూ, సినిమాలోని కాన్సెప్ట్ ప్రేక్షకుల్ని ప్రముఖంగా ఆకర్షించిన అంశాలు. యాదగిరి అలియాస్ యాది (తిరువీర్) పెళ్లికి సిద్ధమవుతాడు. పక్క ఊరిలోని ఓ అమ్మాయిని చూడటానికి వెళ్లి దామిని (ఐశ్వర్య రాజేశ్)పై మనసు పడతాడు. ఆమెనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఆ ఊళ్లో కూడా ఎలాగైనా దామినికి పెళ్లి చేసి సాగనంపాలనేది గ్రామస్తుల ప్లాన్. దానికి కారణం ఆమెకొక విచిత్రమైన సమస్య ఉండటమే. ఆమెను ముట్టుకోగానే షాక్ కొడుతుంది. ఆ సమస్య వల్ల ఊళ్లో వాళ్లు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతుంటారు. అందుకే యాది ఇష్టపడటమే ఆలస్యం... ఆ ఊరంతా కలిసి దామిని పెళ్లిని ఘనంగా చేసి సాగనంపుతుంది. అసలు చిక్కులు ఆ తర్వాతే మొదలవుతాయి. ముట్టుకుంటేనే షాక్ కొట్టే దామినితో యాదగిరి కాపురం ఎలా చేశాడు? అత్తారింట్లో దామిని ఎలా కలిసిపోయింది? ఆమెకున్న షాక్ సమస్యని తన భర్త ఊరి జనాలు ఎప్పుడు ఎలా తెలుసుకున్నారు? యాది పెళ్లి చేసుకోవాలనే నిర్ణయం వెనకున్న బలమైన ఆ కారణాలేమిటి? తదితర విషయాల్ని తెరపై చూడాల్సిందే. తిరువీర్ ఇటీవల నటించిన 'పాపం ప్రతాప్'లో కథానాయకుడి పాత్రకు సమస్య ఉంటుంది.




## ఓటిటిలోకి వచ్చేసిన మా ఇంటి బంగారం

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించి, నిర్మించిన సూపర్‌హిట్ యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'మా ఇంటి బంగారం' ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో భారీ విజయాన్ని నమోదు చేసి రూ. 100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్న ఈ చిత్రం, తాజాగా ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన 'మా ఇంటి బంగారం' కేవలం 28 రోజులకే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి రావడం విశేషం. స్టార్ హీరోల సినిమాలకే త్వరగా ఓటీటీ రిలీజ్ లభించే పరిస్థితుల్లో, మహిళా ప్రధాన కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం అదే స్థాయిలో ప్రేక్షకాదరణ పొందడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. దర్శకురాలు నందిని రెడ్డి తెరకెక్కించిన ఈ చిత్రానికి రాజ్ నిడిమోరు స్క్రీన్‌ప్లే అందించారు. భావోద్వేగాలు, యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను సమపాళ్లలో మేళవించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి మహిళా ప్రధాన తెలుగు చిత్రాల్లో కొత్త రికార్డు సృష్టించింది. ఈ చిత్రంలో సమంత 'స్వర్ణ' పాత్రలో కనిపించింది.




## కియారాపై ట్రోల్స్..

### బ్రిటిష్ నటుడు బెనెడిక్ట్ ఆగ్రహం

గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో యశ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'టాక్సిక్ లోని 'తబాహి' వీడియో పాటపై ట్రోల్స్ వచ్చాయి. యశ్, కియారా మధ్య ఉన్న రొమాంటిక్ సన్నివేశాలపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. యశ్‌ను ప్రశంసిస్తూ.. కియా రాను విమర్శించడంపై 'టాక్సిక్'లో నటిస్తోన్న బ్రిటిష్ నటుడు బెనెడిక్ట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యశ్ అద్భుతంగా కనిపించా డంటూ కామెంట్ సెక్షన్‌లో ఎమోజీలతో నెటిజన్లు ప్రశంసలు కురిపి స్తున్నా రు. కానీ కియారా విషయానికి వస్తే, ఆమెను దారుణంగా ట్రోల్ చేస్తు న్నారు. 'పెళ్లి అయ్యాక కూడా ఇలాంటి సన్నివేశాల్లో నటించడం అవసరమా' అని మాట్లాడుతు న్నారు. ఇది ఎంతవరకు సమంజసం?. యశ్‌కు కూడా పెళ్లయింది.. ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేవలం నటీమ ణులపైనే ఎందుకు ఇంత దారుణంగా ట్రోలింగ్ జరుగు తోంది? వాస్తవాన్ని గ్రహించండి. వారు నటీనటులు. స్క్రీన్‌పై పాత్రల ను పండించడం, కథకు తగ్గట్టుగా నటించడమే వారి పని' అని అన్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)Published at 6-3-439, kisannagar, Karimnagar-505001 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787